


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్. సబ్‌స్క్రైబ్. లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 251 | కర్నూలు | శనివారం అక్టోబర్ 11 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను గట్టెక్కించాం

**ముంబై తరహాలో విశాఖ అభివృద్ధి**

**రైల్వే జోన్, గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టులు**

**2028 నాటికి దేశంలో ఒక ప్రత్యేక సిటీగా వైజాగ్**

**15ఏళ్ల సిఎం ప్రస్థానంలో ఎప్పుడూ ఇన్ని పెట్టుబడులు రాలే**

**రూరల్, అర్బన్ పంచాయితీల ఏర్పాటుకు నిర్ణయం**

**కేబినేట్ భేటీలో మంత్రులతో సిఎం చంద్రబాబు వివరణ**



అమరావతి,అక్టోబర్10 వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకునేందుకు చాలా రకాలుగా ప్రయత్నాలు చేసామని సీఎం చంద్రబాబు తెలిపారు. అందుకే.. దానిని మూతపడకుండా చేయగలిగామని చెప్పారు. ఏపీ కేబినెట్ భేటీలో ఆయన మాట్లాడారు. స్టీల్ ప్లాంట్‌ను నష్టాల నుంచి బయటకు తీసుకుని రాగలిగామని పేర్కొన్నారు. వైజాగ్‌కు రైల్వే జోన్, గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టులను తీసుకువచ్చామని పేర్కొన్నారు. 2028 నాటికి వైజాగ్ దేశంలో ఒక ప్రత్యేక సిటీగా ఉండబోతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఐటీ రంగంలో లక్షలాది ఉద్యోగాలు రాబోతున్నాయని పేర్కొన్నారు. వెస్ట్‌లో ముంబై తరహాలో ఈస్ట్‌లో విశాఖ అభివృద్ధి చెందబోతుందన్నారు. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఆర్సెలార్ మిత్తల్ ప్లాంట్‌కు త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. విశాఖను ముంబై లాగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పంచాయితీ రాజ్‌లో పంచాయతీలు రేషనలైజేషన్ చేసి రూరల్, అర్బన్ పంచాయితీలుగా చేయాలని తెలిపారు. తన 15 ఏళ్ల సీఎం ప్రస్థానంలో ఎప్పుడూ ఇన్ని పెట్టుబడులు రాలేదని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం వర్క్ ఫ్రమ్ హోమ్‌లో 4 లక్షల 70 వేల మంది ఆంధ్రాలో పని చేస్తున్నారని తెలిపారు. దీనిని 10 లక్షలకు పెంచాలని అధికారులకు చెప్పినట్లు చంద్రబాబు స్పష్టం చేశారు. మంత్రులు, సెక్రటరీలకు చెప్పినప్పటికీ శాఖను నడిపించాల్సిన బాధ్యత మంత్రులదే అని తెలిపారు. శాఖలో పని చేయకపోతే వారిని పిలిచి మందలించాల్సింది మంత్రులే అని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేయాల్సింది మంత్రులే కానీ అధికారులు కాదనే విషయం గుర్తు పెట్టుకోవాలని సీఎం చెప్పారు.అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. గూగుల్ డేటా సెంటర్ మనకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెద్ద ఎత్తున రావడంపై పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఇదంతా విజినరీ సిఎం చంద్రబాబు వల్లనే సాధ్యం అయ్యిందన్నారు.

# నందగోకులం కొత్త ఎక్స్‌పీరియన్స్

**లైఫ్ స్కూల్‌కు చంద్రబాబు శ్రీకారం**

**సేవ్ ద బుల్ నినాదం ఆకట్టుకుంది**

**విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్ ప్రారంభం**

**పేద విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరు అద్భుతం**

**నెల్లూరు పర్యటనలో సిఎం చంద్రబాబు నాయుడు**



నెల్లూరు,అక్టోబర్10 సమాజం వల్ల పైకి వచ్చిన ప్రతి ఒక్కరూ సమాజానికి తిరిగి ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమాజం రుణం తీర్చుకోవాలని (మిగతా 8 లో)

# వైద్య విద్యలో పేదలకు అవకాశం ఇవ్వడమే పీపీపీ మోడల్ ఉద్దేశ్యం..

అమరావతి: మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం వెళ్లి గోడలు, ముళ్ల చెట్లు, పిచ్చి మొక్కలు చూసి వచ్చారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విమర్శించారు. వాటిని చూసి ఆహా.. ఓహో.. అంటూ ప్రజల్ని మోసం చేసే విధంగా డ్రామాలు ఆడారని ఆరోపించారు. పీపీపీ మోడల్ అంటే ప్రైవేట్‌కి అమ్మేయడం కాదు.. పనుల్లో ప్రైవేట్ సహకారం మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. కాలేజీల నియంత్రణ అంతా ప్రభుత్వం చేతుల్లోనే ఉంటుందని పట్టాభిరామ్ స్పష్టం చేశారు.వైద్య విద్యలో నాణ్యత పెంచడం, పేదలకు అవకాశం ఇవ్వడమే పీపీపీ మోడల్ ఉద్దేశ్యమని కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. పీపీపీ పద్ధతిలో ప్రతి మెడికల్ కాలేజీలో 50% సీట్లు పేద విద్యార్థులకే కేటాయిస్తామని పేర్కొన్నారు. అలాగే.. పేద విద్యార్థులకు అదే కేటగిరి కింద రూ.15 వేల కేటాయించబడతాయని చెప్పారు. పీపీపీ పద్ధతిని నేషనల్ మెడికల్ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ అభిజాత్ సేట్ సమర్థించారని గుర్తు చేశారు. వైద్య విద్యను ముందుకు తీసుకువెళ్లాలంటే పీపీపీ సరైన దారి అని ఎన్ఎంసీ స్పష్టం చేసిందని వెల్లడించారు.పీపీపీ కాలేజీల ద్వారా పేద విద్యార్థులకు తక్కువ ఫీజుతో మెడికల్ చదివే అవకాశం కలుగుతోందని పట్టాభిరామ్ ఆశాభావం వ్యక్తం చేశారు. జీవో నెం.108 విడుదల చేసింది జగన్ ప్రభుత్వమే అని గుర్తు చేశారు. అదే జీవోను కూటమి ప్రభుత్వం కొనసాగిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ జీవో ప్రకారమే జరుగుతున్న పనుల్ని వైసీపీ నేతలు కుట్రపూరితంగా అడ్డుకుంటున్నారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు.





# పిల్లలపై ఒత్తిడి పెరుగుతోంది.. తల్లిదండ్రులు ఆలోచించాలి

విజయవాడ, అక్టోబర్ 10: ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఇండ్లాస్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. నర్సింగ్ విద్యార్థినిలతో కలిసి మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ లక్ష్మీశా, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, డి.ఎం.హెచ్.ఒ సుహాసిని ర్యాలీలో పాల్గొన్నారు. ఐఎంఏ హాల్ నుంచి ఏలూరు రోడ్, అప్సర థియేటర్ మీదుగా ఐఎంఏ హాల్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నేటి పోటీ ప్రపంచంలో చాలా మంది ఒత్తిడిని తట్టుకోలేక పోతున్నారని.. విద్యార్థుల ప్రతిభను మించి వారిపై ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు ఆలోచనల్లో కూడా మార్పు రావాలని సూచించారు. మానసిక వ్యాధులతో బాధ పడేవారి సంఖ్య పెరుగుతోందన్నారు.ప్రపంచంలో 90 కోట్ల మంది మానసిక వ్యాధులుతో బాధ పడుతున్నారని మంత్రి వెల్లడించారు. వారిని ముందుగా గుర్తించకపోవడం వల్ల ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందన్నారు. మన దేశంలో 15 కోట్ల మంది మానసిక ఇబ్బందులతో బాధ పడుతున్నారని తెలిపారు. సమాజంపై కూడా వీరి ప్రభావం చాలా ఉందన్నారు. ఆర్థిక ప్రభావం కూడా ఒక ట్రిలియన్ డాలర్లుగా ఉందని అన్నారు. మానసిక వ్యాధులపై ప్రజల్లో సరైన అవగాహన కల్పించాలని వ్యాఖ్యానించారు. పిల్లలపై కూడా అనేక విధాలుగా ఒత్తిడి పెరుగుతోందన్నారు. యువత, చిన్న పిల్లలు కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. 2021లో 8067 మంది ఒత్తిడితో ఆత్మహత్యలు చేసుకున్నారని మంత్రి చెప్పుకొచ్చారు.మానసిక వ్యాధులకు చికిత్స అందించేందుకు అవసరమైన సైకియాట్రిక్‌లు మన దగ్గర లేరన్నారు. లక్ష మందికి ముగ్గురు సైకియాట్రిక్‌లు అవసరం ఉంటే 0.75 శాతమే ఉన్నారని వివరించారు. ప్రభుత్వం వైపు నుంచి సహకారం అందిస్తున్నామని.. దేశంలో ఏపీ మంచి వైద్యం అందించడంలో ముందున్నామని వెల్లడించారు. క్లినికల్ సైకాలజీ ఏర్పాటుకు ఇండ్లాస్‌కు అవకాశం ఇచ్చామన్నారు. మానసిక వ్యాధులపై ప్రజలు కూడా అవగాహన పెంచుకోవాలని సూచించారు. తొలి దశలోనే గుర్తించి సరైన వైద్యం ఇప్పించాలన్నారు. పిల్లలు బాగా ఎదగాలనీ కోరుకోవాలి.. కానీ ఒత్తిడి చేసి వారిని మానసికంగా ఇబ్బందులకు గురిచేయవద్దని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

**వాటికి బానిస కావొద్దు: కలెక్టర్** మానసిక ధృడత్వం నేడు చాలా ముఖ్యమని కలెక్టర్ లక్ష్మీ శా అన్నారు. చాలా మంది చిన్న అంశాలకే ఒత్తిడికి గురి అవుతున్నారని.. నలుగురితో కలిసి ఉండలేక మెంటల్‌గా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నేటి సమాజంలో సెల్‌ఫోన్ కూడా మానసిక వ్యాధులకు ప్రధాన కారణంగా చెప్పుకొచ్చారు. గేమ్స్, సోషల్ మీడియా ప్రభావం యువతపై బాగా ఉంటుందని.. వాళ్ల ప్రపంచం దాటి బయటకు రాలేని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. సమాజం మొత్తం ఈ తరహా ఘటనలపై ఆలోచన చేయాలన్నారు. పిల్లలు సెల్ ఫోన్ గేమ్స్‌కు బానిస కాకుండా చూడాలని సూచించారు. సైకియాట్రిక్‌లు ద్వారా తొలి దశలో వైద్యం అందించేలా చూడాలని.. ప్రతి ఒక్కరూ మానసిక రుగ్మతలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ లక్ష్మీ శా వెల్లడించారు.

# సరైన పద్ధతి కాదు.. మాజీ మంత్రి పేర్ని నానిపై ఎస్పీ సీరియస్..



కృష్ణా: మాజీ మంత్రి పేర్ని నానిపై ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సీరియస్ అయ్యారు. సీఐపై పేర్ని నాని వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐ విధులకు ఆటంకం కలిగించేలా వ్యవహరించిన నానిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటీవల మెడికల్ కాలేజ్ వద్ద జరిగిన నిరసన కేసులో కొంత మందికి నోటీసులు ఇచ్చి విచారిస్తున్నామని ఎస్పీ చెప్పుకొచ్చారు. అందులో భాగంగా ౦8గా ఉన్న మేకల సుబ్బన్న అనే వ్యక్తిని కూడా స్టేషన్‌కు పిలిపించి విచారించినట్లు పేర్కొన్నారు. సుబ్బన్నను విచారిస్తున్న సమయంలో పేర్ని నాని గ్రూపుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చారని చెప్పారు.నాఉటా ఛాంబర్‌లోకి వచ్చి విచారణ అధికారి అయిన సీఐని బెదిరించేలా మాజీ మంత్రి పేర్ని నాని మాట్లాడారని ఎస్పీ విద్యాసాగర్ మండిపడ్డారు. దీన్ని జిల్లా పోలీస్ శాఖ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సీఐ విధులకు ఆటంకం కల్గించడమే కాకుండా దురుసుగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు రావడం తప్పులేదు, ఎవరైనా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చు.. అంతేగానీ విచారణ ఎదుర్కొంటున్న వ్యక్తిని విడిపించుకుని వెళ్లిపోతా అనడం సరికాదని పేర్కొన్నారు. పోలీసులతో మాట్లాడేటప్పుడు గౌరవంగా మాట్లాడాలని ఎస్పీ సూచించారు. గ్రూపులుగా వచ్చి గలాటా సృష్టించడం సరైన పద్ధతి కాదు, దీనిపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు స్పష్టం చేశారు.

# రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం

**విజయనగరంలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు**

**ఓర్వకల్లులో రిలయన్స్ కన్స్యూమర్ ప్రాజెక్టు**

**పర్యాటక ప్రాంతాల్లో స్టార్ హోటళ్ల నిర్మాణం**

**గేమ్ చేంజర్‌లా టూరిజం పాలసీ**

**కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి**



అమరావతి,అక్టోబర్10 : మొత్తం రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం మంత్రివర్గ సమావేశం జరిగింది. కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. విజయనగరంలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు, ఓర్వకల్లులో రిలయన్స్ కన్స్యూమర్ ప్రాజెక్టుకు, పర్యాటక ప్రాంతాల్లో స్టార్ హోటళ్ల నిర్మాణ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. శ్రీశైలం ఆలయాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. పలు సంస్థలకు భూ కేటాయింపులు, సబ్సిడీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇలా కేబినెట్ కీలక నిర్ణయాలకు అమోదం తెలిపినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. శుక్రవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంపై ఆయన మాట్లాడారు. క్యాబినెట్ రాష్ట్ర ఆర్థిక పురోగతికి, ఏఐ అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఎస్ఐపీబీ మీటింగ్‌లో చర్చించిన నిర్ణయాలకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి స్పష్టం చేశారు. గడిచిన 15 నెలల కాలంలో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సుకు అనేక పాలసీలు ఇచ్చామని కొలుసు పార్థసారథి తెలిపారు. వివిధ పాలసీలకు అనుగుణంగా ప్రోత్సాహకాలు ఇచ్చి రూ.1.17లక్షల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. సుమారు 70 వేల ఉద్యోగాలు వచ్చేలా క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. అలాగే టాటా పవర్ రెన్యూవబుల్ లిమిటెడ్ ప్లాంటు, చింతా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ప్రాజెక్టులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. తోటపల్లి బ్యారేజి నుంచి 24 ఎంసీఎం నీటి ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. దీనితో పాటు ఎవాపరేషన్ లాసెస్‌కు కూడా నీటిని కేటాయించినట్లు తెలిపారు. రిలయన్స్ కన్సూమర్ ప్రాడెక్టల కింద కర్నూలు జిల్లాలో రూ.758 కోట్లతో ఫ్యాక్టరీ నెలకొల్పడానికి ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

# జిఎస్టీ సంస్కరణలతో వైద్యరంగంలో విప్లవం

**ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం: కలెక్టర్**

విజయవాడ,అక్టోబర్10 ముఖ్యమంత్రి చొరవతో అందుబాటులోకి వచ్చిన జీఎస్‌టీ సంస్కరణల ఫలాలతో సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందని.. సూపర్ జీఎస్‌టీ – సూపర్ సేవింగ్స్‌తో సామాన్యుల జీవితాల్లో కొత్త వెలుగులు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సూపర్ జీఎస్‌టీ 2.0తో వివిధ రంగాల్లో భారం తగ్గిందని.. జీవిత బీమాపై పాత రేటు 18 శాతం ఉంటే ఇప్పుడది సున్నా శాతం అయిందని, ఆరోగ్య–కుటుంబ బీమాలోనూ ఇదే రకమైన మినహాయింపు అందుబాటులోకి వచ్చిందన్నారు. గతంలో ప్రాణ రక్షక మందులపై జీఎస్‌టీ 12 శాతం ఉంటే ఇప్పుడది సున్నా శాతం అయిందన్నారు. వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ కిట్లపై 12 శాతం ఉన్న పన్ను 5 శాతానికి తగ్గిందన్నారు. ఈ సంస్కరణలతో జరుగుతున్న మేలుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయి నుంచి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రులు, రైతు సేవా కేంద్రాలు, అంగన్వాడీలు, విద్యా సంస్థలు.. ఇలా ప్రతిచోటా అవగాహన కల్పిస్తున్నామన్నారు. జీఎస్‌టీ రేట్ల తగ్గింపుతో ఆదా అయిన సొమ్ము ప్రజల జీవితాలకు కొత్త దిశను చూపిస్తాయని, ఈ డబ్బు పెట్టుబడి కోసం, చదువుకోసం, డిపాజిట్ల కోసం.. ఇలా వివిధ రకాలుగా సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. కొత్త జీఎస్‌టీ సంస్కరణలతో రాష్ట్ర ప్రజలకు రూ. 8 వేల కోట్లు, జిల్లా ప్రజలకు దాదాపు రూ. 300 కోట్లు మేర ప్రయోజనం కలుగుతుందన్నారు. ఇంత మంచి అవగాహన కార్యక్రమంలో భాగస్వాములైన జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, ఆసుపత్రులు, డయాగ్నిస్టిక్ట్ కేంద్రాలు.. ఇలా ప్రతిచోటా కొత్త జీఎస్‌టీ సంస్కరణలతో కలుగుతున్న ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జీవిత, ఆరోగ్య బీమాలకు సంబంధించి అధిక ప్రయోజనాలు సామాన్యులకు చేరువవుతున్నాయన్నారు.

# సంపాదకీయం

## మరి తమిళనాడులో ౬౯% రిజర్వేషన్లు ఎలా

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ఆపసోపాలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. న్యాయస్థానాల ముందు ఈ విషయంలో పోరాడాల్సిన పరిస్థితి ఉంది. ఇందుకు కారణం, ఇందిరా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రధానమైనది. రిజర్వేషన్లు 50 శాతం మించడానికి వీలు లేదు అని ఆ కేసులో సుప్రీం ఇచ్చిన తీర్పు, తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న 42 శాతం రిజర్వేషన్ల అమలును మోకాలొడ్డుతోంది. అయితే, తమిళనాడు రాష్ట్రంలో మాత్రం 50 శాతం మించి రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. 1. తమిళనాడులో ప్రస్తుతం 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి. ఆ వివరాలు ఇలా ఉన్నాయి: 2. వెనుకబడిన తరగతులు 30%(దీనిలో బీసీ ముస్లింలకు 3.5% అంతర్గత రిజర్వేషన్ ఉంది)3. అత్యంత వెనుకబడిన తరగతులు/డీనోటిఫైడ్ కమ్యూనిటీలు – 20%4. షెడ్యూల్డ్ కులాలు – 18%షెడ్యూల్డ్ తెగలు – 1% మొత్తం రిజర్వేషన్లు – 69%తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్ల అమలు వెనుక సుదీర్ఘమైన చరిత్ర ఉంది. అక్కడి సామాజిక న్యాయ పోరాటం, అక్కడి రాజకీయ నేతలలో ఉన్న సంకల్పం, చట్టపరమైన వ్యూహాలను వారు అనుసరించడం వల్ల 50 శాతం మించి రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యమైంది. ఈ పూర్వాపరాల్లోకి వెళితే, తమిళనాడుపై ద్రవిడ ఉద్యమ ప్రభావం అంతా ఇంతా కాదు. ఈ రిజర్వేషన్ల డిమాండ్ చరిత్ర 1920ల నుంచి ఉంది. దీని లక్ష్యం ఒక్కటే: బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో అధిక ప్రాధాన్యత కల్పించడం.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మద్రాస్ రాష్ట్రంలో రిజర్వేషన్లు క్రమక్రమంగా పెరగడం ప్రారంభించాయి. 1971ల నాటికి అప్పటి డీఎంకే ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 25 శాతం నుంచి ఒక్కసారిగా 31 శాతానికి పెంచింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు 16 నుంచి 18 శాతానికి పెంచింది. దీంతో 1971ల నాటికి తమిళనాడు రాష్ట్రంలో రిజర్వేషన్లు 49 శాతానికి చేరాయి. ఆ తర్వాత 1980ల నాటికి ఎంజీ రామచంద్రన్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 31 శాతం నుంచి 50 శాతానికి పెంచడం జరిగింది. దీంతో బీసీ, ఎస్సీ, ఎస్టీల మొత్తం రిజర్వేషన్ల శాతం 68 శాతానికి చేరింది. ఆ తర్వాత 1989లో డీఎంకే ప్రభుత్వం గిరిజనులకు ప్రత్యేకంగా మరో 1 శాతం రిజర్వేషన్‌ను పెంచుతూ నిర్ణయం తీసుకుంది .( అంతకు ముందు ఎస్సీ,ఎస్టీలకు కలిపి రిజర్వేషన్లు ఉండేవి) ఇలా తమిళనాడులో రిజర్వేషన్ శాతం 69 శాతానికి చేరింది.అప్పటి వరకు 69 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోన్న తమిళనాడు ప్రభుత్వానికి, 1992లో ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (మండల్ కేసు) లో సుప్రీం కోర్టు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చింది. అరుదైన, అసాధారణ పరిస్థితుల్లో తప్ప దేశంలో రిజర్వేషన్లు 50 శాతం దాటరాదని తీర్పులో పేర్కొంది. ఇది తమిళనాడులో అప్పటికే అమలు అవుతున్న 69 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉంది. అయితే, 69 శాతం రిజర్వేషన్లను యథావిధిగా అమలు చేసేందుకు తమిళనాడు రాజకీయ నేతలు రాజకీయ చతురతను ప్రదర్శించారు. నాటి తమిళనాడు సీఎం జయలలిత వ్యూహాత్మకమైన తీరులో వ్యవహరించింది.ఇందిరా సాహ్నీ కేసు తీర్పుతో తమిళనాడు రిజర్వేషన్లు ప్రమాదంలో పడ్డాయి. దీంతో జయలలిత ప్రభుత్వం తమిళనాడు రిజర్వేషన్ చట్టాన్ని తెచ్చింది. 1994 తమిళనాడు శాసన సభలో చట్టం – 45 ను ఆమోదించింది. ఈ చట్టం రాష్ట్రంలోని విద్య, ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు 69 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నది ప్రధాన లక్ష్యం. ఆ తర్వాత 69 శాతం రిజర్వేషన్ల అమలుకు రాజ్యాంగ రక్షణ కల్పించే దిశగా అడుగులు వేసింది. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో 69 శాతం రిజర్వేషన్ల అమలును జయలలిత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సాయంతో చేర్పించగలిగింది. ఇందుకు 1994లో 76వ రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్‌లో 69 శాతం తమిళనాడు రిజర్వేషన్ల అంశాన్ని చేర్చడం జరిగింది. ఈ షెడ్యూల్‌లో చేరిన చట్టాలపై న్యాయస్థానాలు సమీక్షించలేవు. ఇలా తమిళనాడు రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించబడింది. ఈ కారణంగా, రిజర్వేషన్లు 50 శాతం పరిమితి దాటకూడదని సుప్రీం తీర్పు ఇచ్చినప్పటికీ, తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి.రాజకీయ బేరసారాలు: ఈ రాజ్యాంగ సవరణను చేయించడానికి అప్పటి ముఖ్యమంత్రి జయలలిత, కేంద్రంలో పీవీ నరసింహారావు నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై గట్టి రాజకీయ ఒత్తిడి తీసుకొచ్చారు. తమిళనాడులో కాంగ్రెస్–ఏఐఏడీఎంకే కూటమి బలమైనదికావడంతో, ఈ రాజ్యాంగ సవరణకు అప్పటి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వక తప్పలేదు. రాజకీయ అనివార్యత కారణంగానే 1994లో 76వ రాజ్యాంగ సవరణ చేసి తమిళనాడు రిజర్వేషన్ చట్టం ను 9వ షెడ్యూల్‌లో చేర్చడం జరిగింది.జయలలిత ఒత్తిడికి తలొగ్గిన పీవీ: 1991లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ – అన్నాడీఎంకే తమిళనాడులో పొత్తు పెట్టుకుని అద్భుత ఫలితాలను సాధించాయి. ఆ సమయంలో ప్రధానిగా ఉన్న పీవీ నరసింహారావు పార్లమెంట్‌లో తన ప్రభుత్వ మెజార్టీ కోసం అన్నాడీఎంకే మద్దతుపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది. ఏ మాత్రం జయలలిత కినుక వహించినా పీవీ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయే పరిస్థితి. ఈ కారణంతో తమిళనాడు రిజర్వేషన్ చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని జయలలిత పీవీపై తీవ్ర ఒత్తిడి తెచ్చింది. ఈ కారణంతో పీవీ నరసింహారావు ప్రభుత్వం జయలలిత ఒత్తిడి మేరకు తమిళనాడు రిజర్వేషన్ల చట్టానికి 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా రాజ్యాంగ రక్షణ కల్పించింది. అంతే కాకుండా, తమిళనాడు ద్రవిడ ఉద్యమంతో ముడిపడి ఉన్న రిజర్వేషన్ విధానం. ఇది చాలా కాలం నుంచి అమల్లో ఉంది.

## యువతకు ఉద్యోగాలు కల్పించాలి ఎమ్మెల్యే విజయ కుమార్ -కంపెనీ హెచ్ ఆర్ లతో సమావేశం





అచ్చుతాపురం, అక్టోబర్ 10(శ్రీ చక్ర ):అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి వద్ద గల ఏపీఐఐసీ కార్యాలయంలో శుక్రవారం అన్ని కంపెనీల హెచ్ ఆర్ లతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీ సుందరపు విజయ్ కుమార్ఈ సందర్భంగా ఆయన కంపెనీ హెచ్ ఆర్ లతో మాట్లాడుతూ వారి కంపెనీలలో ఉద్యోగాలను స్థానికులకు ఎక్కువగా ఇచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. కంపెనీల కోసం వారి భూములను అప్పగించిన ప్రజలకు ఉద్యోగాలు ఇవ్వాల్సిన బాధ్యత ఆయా కంపెనీలపై ఉందని గుర్తు చేస్తూ, దానితో పాటుగా కంపెనీలకు భూములు ఇచ్చిన వారి గ్రామాల్లో సి ఎస్ ఆర్ నిధులుతో మౌలిక సదుపాయాలను కల్పించి, గ్రామాలను అభివృద్ధి చేస్తే గ్రామస్తులు కూడా తృప్తి చెందుతారన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం నియోజకవర్గంలో నిరుద్యోగులు ఉండకుండా కంపెనీలలో ఉద్యోగాలు ఇవ్వాలని ప్రతినిధులను కోరారు.


## చిప్పాడ గ్రామంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ





అచ్చుతాపురం, అక్టోబర్ 10(శ్రీ చక్ర):అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం చిప్పాడ గ్రామంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ సుందరపు విజయ్ కుమార్,అచ్యుతాపురం మండలం చిప్పాడ గ్రామంలో శుక్రవారం 45 మందికి ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలుతగా రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూటమి ఎన్డీయే ప్రభుత్వంలో భాగస్వామ్యమైన ప్రధాని నరేంద్రమోదీకి,రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కొణిదెల పవన్ కళ్యాణ్,జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా ఆయనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికీ కూడా ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, ఎంత కష్టమైనా న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానన్నారు.వివిధ అభివృద్ధి పనులకు భూములిచ్చిన నిర్వాసితులందరికీ న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.నియోజకవర్గ అధికారుల పనితీరును కొనియాడారు. ఇలాగే ఆయన పాలనలో ప్రజలకు నిస్వార్థంగా, వేగవంతమైనా భవిష్యత్ లో ఇబ్బందులు తలెత్తకుండా ఉండే విధంగా అన్ని పనులను చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు జనసేన, టిడిపి,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## దీపావళి సందర్భంగా జిల్లా ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్




అనకాపల్లి, అక్టోబర్ 10(శ్రీ చక్ర):దీపావళి పండుగతో పాటు ఇతర వేడుకల సందర్భంగా బాణాసంచా తయారీ, నిల్వ, విక్రయం వంటి కార్యకలాపాలు నిర్వహించే వారు ప్రభుత్వ నిబంధనలు మరియు అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి అని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఇటీవల జిల్లాలోని కోటవురట్ల మండలం, కైలాసపట్నం గ్రామం, కోనసీమ జిల్లా, రాయవరం మండలం, వి.సవరం గ్రామంలో చోటుచేసుకున్న ప్రమాదకర ఘటనలను దృష్టిలో ఉంచుకుని, ప్రజల ప్రాణ భద్రత కోసం బాణాసంచా తయారీ మరియు నిల్వ కేంద్రాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.అనుమతులు లేకుండా లేదా భద్రతా ప్రమాణాలు పాటించకుండా బాణాసంచా తయారు చేయడం, నిల్వ చేయడం లేదా విక్రయించడం పూర్తిగా నిషేధించబడింది.జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని బాణాసంచా గోదాములు, తయారీ కేంద్రాలు మరియు విక్రయ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు కొనసాగుతున్నాయి.భద్రతా ప్రమాణాలు ఉల్లంఘించినా, ఫైర్ సేఫ్టీ పరికరాలు లేకుండా లేదా తగిన భద్రతా సిబ్బంది లేకుండా బాణాసంచా నిల్వ లేదా తయారీ జరిగితే, సంబంధితులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అనధికారిక బాణాసంచా తయారీ, నిల్వ లేదా విక్రయం జరుగుతున్నట్లు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 నంబర్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ పేర్కొంటూ ? “ప్రజల భద్రతే లక్ష్యం ? మీ సహకారమే మా బలం. బాణాసంచా ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి” అని తెలిపారు.

## పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి :మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం



రామచంద్రపురం, అక్టోబర్ 10( శ్రీచక్ర)సోలార్ విద్యుత్ ద్వారా వినియోగదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, పి యం సూర్యఘర్ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలన మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. స్థానిక చింతపల్లి సూరన్న నగర్లో పీఎం సూర్య ఘర్ పథకం కింద పొనగల దానియేలు గృహానికి ఏర్పాటుచేసిన సోలార్ ప్యానెల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ సూర్య ఘర్ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సోలార్ ద్వారా విద్యుత్ ప్రతి ఇంటికి అందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఒక కిలో వాట్ అయితే రూ.30 వేలు, రెండు కిలోవాట్ల విద్యుత్ కు రూ.50 వేలు మూడో కిలోవాట్ల విద్యుత్తు కు రూ.78 వేలు సబ్సిడీ అందిస్తున్నాయని చెప్పారు. దీనితోపాటు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రూ.20 వేలు, ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీలను అందిస్తుందని, ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలని సూచించారు. ఇళ్లపై సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవడంతో కాలుష్య నివారణ కూడా జరుగుతుందన్నారు. ఒక యూనిట్ కు రూ.2.90 పైసలు వినియోగ దారులకు విద్యుత్ శాఖ చెల్లిస్తుందని చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయంలో సైతం సోలార్ విద్యుత్ వాడకాన్ని పెంచుకోవాలని తెలిపారు. అలాగే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు రామచంద్రపురంలోని పలు వార్డుల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, రోడ్లు డ్రైన్లు నిర్మాణం కోసం పలు వార్డుల్లో పర్యటించి ఒక నివేదిక తయారుచేసి అందిస్తామన్నారు. ఈ నివేదిక ద్వారా అభివృద్ధి పనులుకు నిధులు మంజూరు చేసేందుకు మంత్రి సుభాష్ కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, కవలా నానాజీ, కంచుమర్తి బాబు రావు, యేసుదాసు తదితరులు పాల్గొన్నారు.



## కోట లో కాన్షిరాం కు ఘన నివాళులు



కోట అక్టోబర్ 10 (శ్రీ చక్ర): ప్రపంచ మేధావి భావి భారత దేశ దిక్సూచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆలోచనలకు ఆశయాలకు నిజమైన వారసుడు మాన్యశ్రీ కాన్సిరామ్, దేశంలోని దళిత బహుజనులకు రాజ్యాధికారం అందించాలని ఆలోచనలతో ఆశయాలతో,తన జీవితాన్ని త్యాగం చేసి,అలుపెరుగని పోరాటం సాగించి, ఉత్తరప్రదేశ్లో దళితులను కూడా రాజ్యాధికారంలో కూర్చొని పెట్టిన ఘనత కాన్సిరాం గారిది ఆయన వర్ధంతి సందర్భంగా కోటలో బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో అయనకు ఘనంగా నివాళులర్పించారు, అనంతరం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి చేయడం, భారత రాజ్యాంగం మీద దాడి చేయడమే వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మీజూరు మాధవ్,ప్రధాన కార్యదర్శి పాల మల్లి,సహాయ కార్యదర్శి కావాలి వెంకటకృష్ణ,ఆర్గనైజింగ్ సెక్రటరీ పనబాక హేమంత్, గౌరవ సలహాదారులు మీజూరు. శ్రీనివాసులు,బహుజన నాయకులు నవకోటి బాబురావు,సంయుక్త కార్యదర్శిలు దార్ల.ఏడుకొండలు,కుదురు. కోటి, కోశాధికారి పిండి కేశవ,జోరుపల్లి తేజ,తదితరులు పాల్గొన్నారు.

## చల్ల కాలువ బ్రిడ్జి పై నిల్వ ఉన్న మట్టిని తొలిగింపు...,

స్థానికచిరంజీవిఅనేవ్యక్తిస్పందించిరోడ్డుపైమట్టిని తొలిగించడంతో సంతోషం వ్యక్తం చేసిన ద్విచక్ర వాహనదారు లు...,



కోట అక్టోబర్ 10 (శ్రీ చక్ర): కోట మండలంలోని చల్ల కాలువ బ్రిడ్జిపై ఇరువైపులా మట్టి నిల్వ ఉండడంతో స్థానిక వ్యక్తి చిరంజీవి స్పందించి ఇద్దరు కూలీలతో నిల్వ ఉన్న మట్టిని తొలగించారు.ఈ సందర్భంగా బ్రిడ్జిపై ఇరువైపులా మట్టి నిల్వ ఉండడంతో వర్షం వచ్చినప్పుడు రోడ్డుపై వర్షపు నీరు చేరి రాకపోకలకు ఇబ్బందిగా ఉండడం జరుగుతుండేది. అంతేకాకుండా మట్టి ఉండడంతో టు వీలర్ వాహనాలు స్కిడ్ అయ్యి ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొన్నాయి.ఈ నేపథ్యంలో శుక్రవారం ఆయన స్పందించి ఇరువైపులా ఉన్న మట్టిని తొలగించారు.దీంతో ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు

## టపాసులు దుఖాణాల్లో తనిఖీలు






కోట అక్టోబర్ 10 (శ్రీ చక్ర): కోట మండలంలోని టపాసుల దుకాణాలను స్థానిక తహసీల్దార్ కటారి జయ జయ రావు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని విద్యానగర్, వెంకన్నపాలెంలో ఉన్న టపాసులు దుకాణాలును ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ మేరకు దీపావళి పండుగ వేళ ఏర్పాటు చేసే టపాసుల దుకాణాలను జాగ్రత్తగా పాటించాలని దుకాణదారులకు తెలియజేశారు. టపాసుల దుకాణాల్లో ఉండాల్సిన నియమ నిబంధనలు ను తప్పక పాటించాలని తెలిపారు. దుకాణంలో ఆకస్మికంగా విద్యుత్ సరఫరా లేకపోతే అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే చిన్నపాటి జాగ్రత్త వహించడానికి మినీ ఆయిల్ ఇంజన్ ఏర్పాటు చేసుకోవాలని టపాసుల దుకాణాదారులకు తెలిపారు.దుకాణంలో ఎలాంటి ప్రమాదాలు లేకుండా ముందుస్తూ జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ లు కృష్ణ, సుబ్రహ్మణ్యం,అగ్నిమాపక శాఖ అధికారి కే.శ్రీనివాసులు,వి. నాగరాజు,దుకాణాదారులు పెంచలస్వామి, తదితరులు ఉన్నారు.

# ప్రధానమంత్రి సభకు అన్ని ఏర్పాట్లు

## మూడు లక్షల మంది సభకు హాజరు

## పదివేల బస్సుల కు పార్కింగ్ సౌకర్యం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి





కర్నూలు,అక్టోబర్ 10 (శ్రీచక్ర): ఈనెల 16న జరిగే ప్రధానమంత్రి బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. శుక్రవారం సాయంకాలం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మీడియాతో మాట్లాడుతూ ఈనెల 16న దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు ముందుగా ఓర్వకల్ ఏర్పోర్ట్ చేరుకొని అక్కడి నుండి శ్రీశైలం వెళ్లి దర్శనానంతరం నన్నూరు టోల్ ప్లాజా దగ్గర రాగ మయూరి వెంచర్ లో ఏర్పాటుచేసిన" సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ " బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగ సభ 40 ఎకరములలో మూడు లక్షల మంది సమావేశంలో పాల్గొనే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని , 347 ఎకరాలలో 10వేల బస్సులు నిలుపుకునే విధంగా 12 పార్కింగ్ పాయింట్స్ లు ఏర్పాటు చేయడం జరిగిందని , అన్ని పార్కింగ్ పాయింట్లు జాతీయ రహదారి కి అనుసంధానం చేసే విధంగా అంతర్గత రహదారులు కూడా నిర్మించడం రేపు సాయంకాలానికి పూర్తవుతుందని తెలిపారు. పబ్లిక్ మీటింగ్ కు వచ్చిన ప్రజలందరికీ 15 లక్షల లీటర్ల త్రాగునీరు , మజ్జిగ , భోజనం మరియు అవసరమైన వైద్య సదుపాయాలు, టాయిలెట్స్ ఏర్పాట్లు ఉంటాయని తెలియజేశారు.

# అవధూత శ్రీ కాశీ రెడ్డి నాయన ఆశ్రమానికి కేంద్ర అనుమతులు ఇప్పించాలి

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరిట కర్నూలు విమానాశ్రయానికి జి.ఓ. విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం విజ్ఞప్తి



కర్నూలు, అక్టోబర్ 10 (శ్రీచక్ర): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలోని అవధూత శ్రీ కాశీ రెడ్డి నాయన సమాధి ఆశ్రమానికి కేంద్ర ప్రభుత్వ అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. అలాగే, కర్నూలు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విమానాశ్రయం అని పేరు పెట్టి వెంటనే జి.ఓ. విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ రెండు ముఖ్యమైన ప్రజా డిమాండ్లను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరికి వినతిపత్రం సమర్పించి కర్నూలు పర్యటనకు విచ్చేయనున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి వివరించి, ఈ అంశాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిర్రు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర సంఘటన కార్యదర్శి తూముకుంట ప్రతాప్ రెడ్డిలు శుక్రవారం కోరారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ కర్నూలు విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టడం చారిత్రాత్మక నిర్ణయం అవుతుంది. అలాగే అవధూత శ్రీ కాశీ రెడ్డి నాయన ఆశ్రమం యాత్రా కేంద్రంగా అభివృద్ధి చెందేందుకు కేంద్ర అనుమతులు అత్యవసరం అని అన్నారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి ని కలిసిన రాంపురం రెడ్డి సోదరులు

మంత్రాలయం, అక్టోబర్ 10,(శ్రీచక్ర) : కర్నూలు లో జరిగిన వైస్సార్సీపీ ముఖ్య నేతల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని జిల్లా అధ్యక్షులు ఎస్వీ. మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో, ఆదోని మాజీ ఎమ్మెల్యే శ్రీ. వై. సాయిప్రసాద్ రెడ్డి తో కలిసి వైస్సార్సీపీ నేత. వై. ప్రదీప్ రెడ్డి , రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పురుషోత్తం రెడ్డి మంత్రాలయం మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి , బూదూరు లక్ష్మి నారాయణ రెడ్డి తో కలిసి మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. అనంతరం ఆయనకు శాలువ కప్పి సన్మానించి స్వీట్ బాక్స్ అందజేశారు. రాష్ట్ర స్థాయి పదవుల్లో నియోజకవర్గానికి కేటాయించడంతో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి రాంపురం రెడ్డి సోదరుల తరుపున పురుషోత్తం రెడ్డి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



# కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ప్రజలకు తెలపాలి రీజినల్-కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి , కాటసాని రాంభూపాల్ రెడ్డి





నంద్యాల, అక్టోబర్ 10 (శ్రీచక్ర): వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా విస్తృత స్థాయి సంస్థాగత సమావేశానికి ముఖ్య అతిధులుగా రీజినల్–కో– ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మరియు పార్టీ ముఖ్య నేతలు సమావేశానికి హాజరయ్యారు. శుక్రవారం నంద్యాల లోని ఆర్కే కన్వెన్షన్ హాల్ నందు జిల్లా విస్తృత స్థాయి సంస్థాగత సమావేశం నిర్వహించడం జరిగింది. వైఎస్ఆర్సిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ పోస్టర్ ను పార్టీ ముఖ్య నేతలు ఆవిష్కరించారు. కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక గ్రామాల్లో ఏ విధంగా కమిటిలు ఏర్పాటు చేయాలి పార్టీ ఏ విధంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతోనే మా నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశం మేరకు రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి సంస్థగత సమావేశం నిర్వహించడం జరిగింది. మండల మరియు గ్రామలలో కమిటీలు ఏర్పాటు చేయడానికి ప్రతి ఒక్క నియోజకవర్గం ఇంచార్జి మరియు నాయకులు అందరూ కలిసి ప్రతి ఒక్క గ్రామానికి వెళ్ళి ఈ రోజు నుండి గ్రామాలకు వెళ్లి కమిటిలను ఏర్పాటు చేయాలన్నారు. దానితో పాటు తెలుగుదేశం పార్టీ వారు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ, ఎక్సైస్ పాలసీలో మొత్తం ఎంత మంది నకిలీ మద్యం సేవించి ఆరోగ్యం చెడిపోయి ఎంత మంది చనిపోయి అన్యాయమైపోయారో అటువంటి విషయాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండి నకిలీ మద్యం తయారుచేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్దాయిలుగా ఉన్నారు. దానిని కప్పి పుచ్చుకోవడానికి ఇంకోరిమీద చెప్పే పరిస్థితులలో తెలుగుదేశం నాయకులు,పచ్చ మీడియా ఉన్నాయి అంటే మనం ఒక్కసారి ఆలోచించాలి. కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ప్రజలకు తెలియజేయాలి. ఈరోజు మెడికల్ కాలేజీలు ప్రభుత్వంగా మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే. పేద ప్రజలఅందరికి కూడా ఉచిత వైద్యంతో పాటు పేద విద్యార్థులు కూడా చదవడానికి అవకాశం ఉంటుంది. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే వారు డబ్బుల కోసం పేద ప్రజలు ఆస్తులను అమ్ముకొనే పరిస్థితి వస్తుంది అని వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, నంద్యాల మాజీ ఎంపీ పొచ బ్రహ్మానంద రెడ్డి, కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాషా,మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి,శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి,నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిరెడ్డి గారు,ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల నాని, నందికొట్కూరు ఇంచార్జి దార సుదీర్ మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


# ఎస్ఎంకెవి విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ ...... నరసింహాచారి





పెద్దకడబూరు, అక్టోబర్ 10, ( శ్రీ చక్ర) : మంత్రాలయం మండలం విద్యానగర్ గ్రామం నందు ఉన్న ఎస్ఎంకెవి ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను పెద్దకడబూరు మండలం చిన్న తుంబలం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, వాలంటీర్ వింగ్ మండల అధ్యక్షుడు నరసింహాచారి, కృష్ణంరాజు,రాఘ ప్ప,నాగరాజు నాయక్ లు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం మండలం విద్యానగర్ గ్రామంలో దాదాపు 50 మంది ఎస్ఎంకెవి ఉన్నత పాఠశాల విద్యార్థులకు తమ సొంత నిధులతో క్రీడా దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా విద్యార్థులకు క్రీడా దుస్తులైన టీషర్ట్స్, షార్ట్స్ అందజేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో కూడా విద్యార్థిని విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామన్నారు. గ్రామీణ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని,స్నేహ బంధాన్ని పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు. గ్రామీణ విద్యార్థిని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో తమ వంతు బాధ్యతగా క్రీడా దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మీకాంత్, ఉపాధ్యాయ బృందం, వైసిపి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి చేయూతనివ్వడమేలక్ష్యం..... రమాకాంత రెడ్డి



పెద్దకడబూరు, అక్టోబర్ 10, ( శ్రీ చక్ర ) : మండలంలో ఉన్న ప్రతి పేదవాడికి చేయూతనివ్వడమే తమ లక్ష్యం అని టిడిపి తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దొడ్డి మేకల గ్రామానికి చెందిన బెస్త ఈరన్న కుమారుడు బెస్త రంగనాథ్కు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల సేమియా బాల యోజన పథకం కింద మంజూరైన 10 లక్షల రూపాయల ధ్రువీకరణ పత్రాన్ని తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో తనను, తన కుటుంబాన్ని నమ్ముకున్న గ్రామనాయకులకు, కార్యకర్తలకు, పేదలకు, అభిమానులకు కచ్చితంగా న్యాయం చేకూరుస్తామన్నారు. ప్రధానంగా మండల పరిధిలోని దొడ్డి మేకల గ్రామానికి చెందిన బెస్త ఈరన్న కుమారుడు బెస్త రంగనాత్ గత కొద్ది కాలం నుండి తల సేమియా వ్యాధితో బాధపడుతున్నట్లు వారి కుటుంబ సభ్యులు, గ్రామ నాయకులు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. దీంతో ఈ విషయాన్ని కర్నూల్ పార్లమెంటు సభ్యులు బస్తి పాటి పంచలింగాల నాగరాజు దృష్టికి తను తీసుకువెళ్లానని తెలిపారు. ఇందుకు ఎంపీ స్పందించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల సేమియా బాల యోజన పథకం కింద ఆ వ్యాధిగ్రస్తుడికి 10 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. మండలంలో ఎవరికి ఏ కష్టమొచ్చినా తమను సంప్రదించాలన్నారు. గత కాలానికి,ఈ కాలానికి ఏపని చేసిన పేదవాళ్ల నుండి ఏ ఒక్క రూపాయి కూడా వసూలు చేసే నైజం మా కుటుంబంలో లేదన్నారు. పేద ప్రజలకు చేసిన సేవలే నన్ను, నా కుటుంబాన్ని కాపాడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డిమేకల గ్రామ నాయకులు నరసింహారెడ్డి, నారాయణరెడ్డి, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# మానసిక రోగుల వార్డును సందర్శించిన న్యాయమూర్తి



కర్నూలు లీగల్, అక్టోబర్ 10 (శ్రీ చక్ర): ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కర్నూలులోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని మానసిక రోగుల వార్డును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి సందర్శించారు. మానసిక వికలాంగులకు న్యాయమూర్తి పండ్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మానసిక వికలాంగులకు సమాజంలో మిగతా వారిలా జీవించే హక్కు కలదని పేర్కొన్నారు. మానసిక వికలాంగుల హక్కులకు భంగం కలిగితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. మానసిక ఆరోగ్యం బాగా లేని వారికి వైద్య చికిత్సలు నిర్వహిస్తే ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. మానసిక వికలాంగులకు ఉచిత న్యాయ సహాయంను అందిస్తామన్నారు. ఔంబూం (మానసిక అనా రోగ్యం, మేధో వైకల్యం వ్యక్తులకు న్యాయ సేవలు) పథకం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానసిక ఆరోగ్య వార్డ్ హెడ్ అఫ్ డిపార్ట్మెంట్ డాక్టర్ నాగేశ్వరావు, సైకియాట్రిస్ట్ డాక్టర్ చైతన్యకుమార్, డాక్టర్ యతిరాజు, లీగల్ సర్వీసెస్ యూనిట్ నెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, వైద్య అధికారులు, మానసిక వికలాంగుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి టీజీ భరత్, ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్





కర్నూలు, అక్టోబర్ 10 (శ్రీచక్ర): ఈ నెల 16వ తేదీన ప్రధానమంత్రి జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ లు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కర్నూలు పర్యటన సందర్భంగా ప్రధాన మంత్రి శ్రీశైల భ్రమరాంబ, మల్లిఖార్జున స్వామిని దర్శనం చేసుకోనున్నారని, అనంతరం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరులో నిర్వహించే జీఎస్టీ 2.0 బహిరంగ సభకు హాజరవుతారన్నారన్నారు.. ప్రధాన మంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు.. సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని, ఆహారం, తాగునీరు సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి, ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ లు హెలిప్యాడ్, సభ ప్రాంగణం, అప్రోచ్ రోడ్లను, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రసన్న వెంకటేష్, ఐఏఎస్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, అన్నమయ్య జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు..

# జిల్లాస్థాయి షటిల్ బ్యాట్మింటన్ పోటీలకు కోట బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక

కోట అక్టోబర్ 10 (శ్రీ చక్ర): 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలలో భాగంగా శుక్రవారం గూడూరులోని డి.ఆర్.డబ్ల్యు కాలేజీ ఆవరణంలోని ఎ.ఆదిలక్ష్మమ్మ ఆడిటోరియం నందు నిర్వహించిన డివిజన్ స్థాయి షటిల్ బ్యాట్మింటన్ పోటీలలో కోట మండలం కోటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పాకం.సౌమ్య,వల్లం.శ్రీవిద్య లు డివిజన్ స్థాయి షటిల్ బ్యాట్మింటన్ పోటీలలో గెలుపొంది జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు పాకం సౌమ్య,వల్లం శ్రీవిద్య లను అభినందించారు.



## అక్రమ గంజాయి తరలిస్తున్న ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు 17 కేజీల గంజాయి స్వాధీనం



యలమంచిలి, అక్టోబర్ 10(శ్రీ చక్ర): ఎలమంచిలి మండలం, షేకిళ్లపాలెం జంక్షన్ వద్ద అనకాపల్లి వైపు నుండి తుని వైపు వేళ్ళు మార్గం లో మోటార్ సైకిల్ పై అక్రమంగా గంజాయిని తరలిస్తున్న తమిళనాడుకు చెందిన 1. ఆర్.సంతోష్ శివం(23), 2. జె. కార్తీక్ (22 )అను ఇద్దరు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 17 కేజీ ల గంజాయి ని, ఒక మోటార్ సైకిల్ ని, ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీన పరచుకొనిఎస్సై ఉపేంద్ర కేసు నమోదు పరిచి ఆ ఇద్దరు ముద్దాయిలను రిమాండ్ కు తరలించడం అయినది. ఒడిశా ఏజెన్సీ నుండి తమిళనాడు కు గంజాయి ని తీసుకువెళ్తున్నట్లు విచారణ లో తెలియవచ్చింది.

## హసన్ బాధ సర్పంచ్ సతీష్ రావు ఆద్వర్యంలో గాలికుంటి వ్యాది టీకాలు.గ్రామంలో 70 పశువులకు టీకాలు



రామచంద్రపురం, అక్టోబర్ 10 (శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో రామచంద్రపురం పశుసంవర్ధక ఏ.డి డాక్టర్ ఓ.రామకృష్ణ పర్యవేక్షణలో పశుసంవర్ధక సహాయకురాలు టి.నాగ మల్లీశ్వరి సిబ్బందితో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గాలికుంట వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న 70 పశువులకు గాలికుంటీ నిరోధక టీకాలు వేసినట్లు పశుసంవర్ధక సహాయకురాలు నాగ మల్లీశ్వరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కృత్తివెంటి పాఠశాలలో జీఎస్టీ తగ్గింపుపై విద్యార్థులకు అవగాహన






రామచంద్రపురం, అక్టోబర్ 10 (శ్రీచక్ర)కృతి వెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామచంద్రపురం నందు జీఎస్టీ 2.0 ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్. రామకృష్ణ ఆధ్వర్యంలో జీఎస్టీ వల్ల వచ్చే ఆర్థిక సంస్కరణలు ప్రయోజనాలు విద్యార్థులకు వివరించారు. శుక్రవారం "పరిశ్రమ ,వ్యాపారం, సూక్ష్మ మరియు చిన్న తరహా పరిశ్రమలు నూతన ఆవిష్కరణలు సంస్థలు మరియు ఉద్యోగితులపై నూతన జీఎస్టీ 2.0 ప్రభావం" అనే అంశం మీద సెమినార్ నిర్వహించారు. ప్రముఖ టాక్స్ కన్సల్టెంట్ కాకినాడ బి.ఎస్. సీతాపతి విద్యార్థులును ఉద్దేశించి, జీఎస్టీ ప్రారంభానికి ముందు, ప్రారంభించిన తర్వాత మరియు ప్రస్తుతం వచ్చిన నూతన సంస్కరణలు విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎకనామిక్స్ అధ్యాపకులు బి.రవికుమార్, కామర్స్ అధ్యాపకులు ఆర్.వెంకటేశ్వర్లు ,జి.ఎస్. దుర్గారావు, జే. రాజేష్, హిందీ విభాగాధిపతి డాక్టర్ ఎన్వి. రమణ , పాల్గొన్నారు. అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రేషన్ డిపోలు తనిఖీ చేసిన అధికారులు...

ఎస్ రాయవరం,అక్టోబర్ 10(శ్రీ చక్ర):మండలంలో ఎస్ రాయవరం ధర్మవరం గ్రామంలో రేషన్ బియ్యం తూకం సరిగ్గా లేదని దీనిపై ఫిర్యాదు మేరకు రేషన్ డిపోలు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్టేట్ ఫుడ్ కమిటీ మెంబర్ కాంతారావు మాట్లాడుతూ రేషన్ డిపోలో సరైన సమాచారం బోర్డులు గాని రేషన్ డిపోకు సంబంధించి ఇక్కడ ఎటువంటి ఆధారాలు లేక పోవడం ఆర్షం వ్యక్తం చేశారు. వచ్చిన అధికారులకు రేషన్ డిపోలు గుర్తుపట్టేలా బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన డీలర్లని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు విద్యా శాఖ డిప్యూటీ డిఇఓ అప్పారావు, సివిల్ డిప్యూటీ తాసిల్దార్ గణపతి, మరి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# గొల్లపాలెంలో మండలస్థాయి క్రీడాకారులు ఎంపిక

కాజులూరు, అక్టోబర్ 10 (శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ కాజులూరు మండల స్థాయి బాలికల సెలక్షన్స్ ,టోర్నమెంట్ గొల్లపాలెంలో జిల్లాపరిషత్ పాఠశాల నందు నిర్వహించారు. ఈటోర్నమెంటుని పాఠశాల హెచ్ ఎం సుశీలా మణి ప్రారంభించారు. ఈసందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయులు, మహిళా పీడీ లను వేదిక మీదకు ఆహ్వానించారు. మండల పరిధిలో 9 ఉన్నత పాఠశాలల నుండి సుమారు 150 మంది బాలికలు ఈటోర్నమెంట్లో పాల్గొన్నారు. ఎంపిక అయిన క్రీడాకారిణిలు వచ్చే వారం కాకినాడలో జరిగే డివిజన్ స్థాయి సెలక్షన్లో పాల్గొంటారని మండలస్పోర్ట్స్ కో ఆర్డినేటర్ జి.సునీల్ కుమార్ తెలిపారు





ఈ కార్యక్రమం లో పీడీ లు ఇమ్మాన్యేల్ రాజ్,ఆర్ అప్పారావు, టివిన్వీఆర్ మూర్తి, జయ లక్ష్మి, ఎన్ శ్రీను, జగదీశ్, రాజ్య లక్ష్మి,పాఠశాల ఉపాధ్యాయులు ధన లక్ష్మి, ప్రమీల, ప్రసాద్, గంగరాజు, భాను, దుర్గా రత్నం , తదితరులు పాల్గొన్నారు.

# కుయ్యేరులో సత్తెమ్మ తల్లి ఆలయ పున: ప్రతిష్టకు విశేష పూజలు

### వందలాది సౌభాగ్య స్త్రీలచే కుంకుమ పూజలు గ్రామంలో 7 నుంచి 11వరకూ పలు కార్యక్రమాలు

కాజులూరు, అక్టోబర్ 10 (శ్రీచక్ర) కాజులూరు మండలం కుయ్యేరు గ్రామంలోశ్రీచోడిశెట్టి వారి సత్తమ్మ తల్లి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా గత 7 వ తేది నుండి పలు శాంతి కార్యక్రమాలు వందలాది మంది భక్తులు నడుమ వేద పండితులతో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.ఇందులో బాగంగా శుక్రవారం ఉదయం సౌభాగ్య స్త్రీలచే సాముహిక కుంకుమార్చన కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కుంకుమార్చనలో పాల్గోన్న వారు కేవలం పూజ సామగ్రి తెచ్చుకోగా అభిషేకం సామాగ్రిని ఆలయ కమిటీ ఏర్పాటు చేసింది.శుక్రవారం ఉదయం గవ్యాంతమార్జనలు పునఃపూజలు-ధాన్యాధివాసాంగ బింభోద్వాసన-ప్రాతరౌపాతన దిగ్ధవతా బలిహరణ "సౌభాగ్య స్త్రీలనే సామూహిక కుంకుమార్చన" ప్రసాద వితరణ అలాగే సాయంత్రం బింబశుద్ధి సమస్త దేవతాహ్వానార్ధం తాలాన సంచశయ్యా దివాసం త్రికుండముల యందు అంగ ప్రత్యంగ దీక్షా- కళాహోమములు-





దిగ్దేవతా బలిహరణ ప్రసాదవితరణతో ముగిసింది . శనివారం ఉదయం గవ్యాంతమార్జనలు ,పేరపూజ నవరత్న వ్యాసము, గర్తవ్యాసముతో ప్రారభమై 9-07 నిముషాలకు యంత్రం మరియు ఘటం ప్రతిష్ట జీవన్యాసములు,కుంభం పోయుట ,గోదృష్టి, మాకూష్మాందచ్చేదన, మహాపూర్ణాహుతి, ఆచార్యపూజ,అగ్ని ప్రదక్షిణం,దీక్షావిరమణ మహాదాశీర్వచనతో పండిత సత్కారములు అమ్మవారి ప్రదము దరపణం తదితరు కార్యక్రమాలు చేపట్టనున్నారు .ప్రతిష్ట రోజు శనివారం అమ్మ వారి కి నివేదన గా 9 లేదా,11 గాని, 21 గానీ భక్తులు బూరెలు తీసుకు రావాలని అలాగే ప్రతిష్ట అనంతరం అఖండ అన్న సంతర్పణ జరుగుతున్నట్లు యావన్మంది ఈ కార్యక్రమాలలో పాల్గొని, అమ్మ వారి తీర్థ ప్రసాదాలు తీసుకుని, శ్రీ సత్తమ్మ తల్లి అమ్మ వారి కృపకు పాత్రులు కా?లని సత్తమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీ ఈసందర్భంగా పేర్కొంది .

# మద్యం గ్రామాల్లో ఏరులై పారుతున్న అక్రమ మద్యం మాముళ్ళ మత్తులో ఎక్సైజ్ అదికారులు

### సోమవారం పిజిఆర్ఎస్ జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తాం సిపిఎంవి.

మాడుగుల, అక్టోబర్ 10(శ్రీ చక్ర):వి మాడుగుల ఎక్సైజ్ పరిదిలో అక్రమ మద్యం ఏరులై పారుతుందని మామ్ముళ్ళు మత్తులో ఎక్సైజ్ అదికారులు నిద్ర పోతున్నారని దీనిపై సోమవారం పిజిఆర్ఎస్ లో పిర్యాదు చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న మండల కార్యదర్శి ఇరటనర సింహమూర్తి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బిటి స్పష్టం చేసారు శుక్రవారం మాడుగులలో వీలేకర్ల సమాశంలో మాట్లాడారు ప్రభుత్వ నిబంధన లకు విరుద్ధంగా మద్యం వ్యాపారులు బరి తెగింపుకు పూను కుంటున్నారని తెలిపారు. దీనిని అరికట్ట వలసిన ఎక్సైజ్ అదికారులు మామ్ముళ్ళు మత్తులో నిద్ర పోతున్నారని తెలిపారు. పైగా గ్రామాల్లో బెల్డ్ షాపులు ఎక్కడ ఉన్నాయో చూపిస్తె చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అదికారులు చేప్పడం విడ్డూరంగా ఉందన్నారు.ఎక్సైజ్ పరిదిలో ప్రతిగ్రామాలోను విచ్చల విడిగా మద్యం బెల్ట్ షాపులు నిర్వహణ చేస్తు పేదలు కష్టాన్ని దోసు కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు,ప్రభుత్వ కేటాయించిన లైసెన్స్ షాపులకు,అనుబంధంగా గ్రామాల్లో గోలుసు షాపులు పెట్టి అక్రమ మద్యం అమ్మకాలు చేపాడుతున్నాని అన్నారు.చిన్న చిన్న గ్రామాల్లోను సైతం కిల్లి కోట్టు లోను పాన్ షాపులు దాబాల్లోను టి కోట్టుల్లో సైతం విచ్చల విడిగా మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని ఇది అత్యంత దుర్మార్గ మన్నారు చిన్న పిల్లలు మహిళలు నిత్యం తిరుతున్న రోడ్లు పక్కన బెల్ట్ షాపులు నిర్వహించడం చట్టాన్ని విశ్మరించడ మేనని




తెలిపారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించడం వల్ల ప్రభుత్వం కేటాయించిన యం ఆర్పి ధరల కంటే బెల్ట్ షాపులో ఒక బాటిల్ దగ్గర అదనంగా 50 నుండి 100 రూపాయలు అదనంగా వసూళ్లు చేస్తున్నారని తెలిపారు.గ్రామాల్లో మద్యం విక్రయించడానికి అనధికారిక వేలం పాటలు లక్షల్లో నిర్వహించి బెల్టు షాపులు యజ మానులు సొమ్ము చేసుకుంటు న్నారని తెలిపారు అక్రమఅమ్మ కాలు జరగడంతో సామాన్యులు నిరు పేదలు కూలీలు జేబులు ఖాళీ అవు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామాల్లో దర్జాగా మద్యం విక్రయాలు నిర్వహించ డంవల్ల మద్యం పట్ల ఎక్కువ శాతం యువత మద్యానికి బానిసలు అవుతున్నారని తెలిపారు. నిభందనులు ప్రకారం గ్రామానికి కనీసం 200మిటర్లు దూరంలో మద్యం షాపులు పెట్టాలని కాని ఇది ఎక్కడ అమలు కావడం లెదన్నారు. బడి గుడి వంటి ప్రదేశాల్లో పెట్ట రాదని నిభందనులు ఉన్న ఎక్కడ అమలు కావడం లెదన్నారు.గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ మద్యం షాపులు నిర్వహించిన ప్పుడు కనీసం కీలోమీటారు దూరంలో షాపులు నిర్వాహన జరిగేదని ప్రస్తుతం నిబంధనలకు పాతర వేసారని తెలిపారు. గ్రామాల్లో అయితే,తెల్లవారు జాము నుంచే మద్యం బెల్ట్ షాపులు తెరిసి ఉంచుతున్నారని తెలిపారు. బెల్ట్ షాపులు వద్ద పదుల సంఖ్యలో మందు బాబులు బార్లు తీరు తున్నారని అన్నారు.ఎంతో మంది పేద కుటుంబాలు వీటి ప్రభావంతో రోడ్డున పడుతున్నారని తెలిపారు మరికొన్ని గ్రామాల్లో మద్యం వ్యాపారం వలన మహిళలు మైనర్ బాలికలపై హత్య చారాలు పెరిగి పోతున్నాయని దీన్ని నివారించ వలసిన ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసు కొకుండా నిమ్మకు నీరుత్తెనట్లు అక్రమ బెల్టు షాపులపై చర్యలు తీవాలని లైసెన్సులు లేని దాబాల్లో మద్యం అమ్మకాలుపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అదికారులు మామ్ముళ్ళు మత్తును విడనాడాలని సోమవారం పిజిఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

# మందు గుండు సామాగ్రి తయారీ కేంద్రాలు తనిఖీలు


### పగటి వేళల్లోనే తయారి కేంద్రాల్లో పని చేయాలి - ఆర్డీవో దేవరకొండ అఖిల





రామచంద్రపురం, అక్టోబర్ 10 (శ్రీచక్ర) రామచంద్రపురం రెవెన్యూ డివిజినల్ అధికారి, దేవరకొండ అఖిల రామచంద్రపురం డివిజన్ పరిధిలో మండలాల్లో గల మందు గుండు సామగ్రి తయారీ కేంద్రాలను డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్, డిస్ట్రిక్ లేబర్ ఆఫీసర్, సబ్- డివిజినల్ పోలీసు అధికారులు తోపాటు రామచంద్రపురం రెవెన్యూ సిబ్బందితో కలసి జాయింట్ తనిఖీ నిర్వహించారు. ఈమేరకు శుక్రవారం సాయంత్రం రామచంద్రపురం డివిజనల్ లోని మొత్తం మందుగుండు సామాగ్రీ తయారీ కేంద్రాల లైసెన్స్ లు (ఎల్ఇ 1) అనుమతులు కలిగి 07 యూనిట్లు ఉన్నట్లు పేర్కొన్నారు, అమ్మకం లైసెన్స్ (ఎల్ఇ 5) 05 యూనిట్లు అనుమతులు కలిగి ఉండగాఈ తనిఖీ లో భాగంగా రామచంద్రపురం డివిజన్ లో మందుగుండు సామాగ్రి తయారీ లైసెన్స్(ఎల్ఇ1) మరియు అమ్మకం లైసెన్స్(ఎల్ఇ5) కలిగిన కేంద్రాలను తనిఖీ చేసి, ఆయా కేంద్రాలలో లైసెన్స్ నిబందనల ప్రకారం ఉండవలసిన పరికరాలు ఫైర్ ఎక్స్టింగ్యూషర్, వాటర్ నిల్వ టాంక్లు, ఇసుక బక్కెట్లు , తగు గాలి వెలుతురు ఉన్నాయా అనే విషయాలపై పరిశీలించారు.అలాగే అక్కడ పనిచేస్తున్న సిబ్బంది అందరికీ జీవిత భీమా కలిగి ఉండాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా నిభంధనల ప్రకారం ముంధస్తు చర్యలు తీసుకోవిలని పేర్కొన్నారు.అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే అప్రమత్తంగా ఉండాలని, వాటిపై నైపుణ్యం ఉన్న వారిని మాత్రమే కార్మికులుగా నియమించాలన్నారు ఫైర్ ఎక్స్టెంజేరియస్ వాడకం పై అనుభవం ఉండాలని 19 సంవత్సరాల వయసు లోపువారిని పని నిమిత్తం నియమించ కూడదని అక్కడ పని చేసే సిబ్బందికి అగ్నిమాపక పరికరాల వాడకం పై శిక్షణ ఇవ్వాలని పగటి వేళల్లో మాత్రమే తయారీ కేంద్రం నందు పనిచేయాలని అందరు లైసెన్స్ ధారులకు, కార్మికులకు సూచనలు సలహాలు ఇచ్చారు.

## ప్లాంటేషన్ లో జామాయిల్ కర్ర లను దొంగలిస్తే కఠిన చర్యలు - ప్లాంట్ మేనేజర్ వసంత



జీలుగుమిల్లి అక్టోబర్ 10(శ్రీ చక్ర)మండలం లోని ఏ పి ఎఫ్ డి సి కార్పొరేషన్ పరిధిలో జామాయిల్ బాదు లను అక్రమంగా నరికి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని జంగారెడ్డిగూడెం జోన్ ప్లాంట్ మేనేజర్ వసంత కుమారి హెచ్చరించారు. శుక్రవారం జీలుగుమిల్లి ప్లాంటేషన్ పరిధిలో 2006,2013 సంవత్సరాల్లో సుమారు 56 హెక్టార్లలో నాటిన జామాయిల్ ప్లాంటేషన్ ను పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్లాంటేషన్ లో అక్కడక్కడ జామాయిల్ ను నరికి చెల్ల చెదురుగా పడేసిన చెట్ల ను గుర్తించామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో జామాయిల్ బాదు లను అక్రమంగా నరికి తరలిస్తే అట్టి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె తో పాటు డిప్యూటీ ప్లాంట్ మేనేజర్ రెహమాన్ సిబ్బంది ఉన్నారు.



శ్రీ చక్ర
శనివారం అక్టోబర్ 11 2025

## వైస్ ఛాన్సలర్స్ నియామకం లో రజకులకు సముచిత స్థానం కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన రెండు రాష్ట్రాల అధ్యక్షులు శంకర్





మార్కాపురం. అక్టోబర్ 10 శ్రీ చక్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల ఐదు యూనివర్సిటీల కు నూతన వైస్ ఛాన్సలర్స్ లను ప్రభుత్వం నియమించడం విధితమే! అందులో రజక కమ్యూనిటీ కీ చెందిన విజయనగరం జేఎన్టీయూ గురజాడ యూనివర్సిటీ కి వెంకట సుబ్బారావు ను నియమించడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి రజకుల పట్ల వారికున్న చిత్తశుద్ధి కి నిదర్శనం అని రజక విద్యా సంక్షేమ సేవా సంఘం ఆంధ్రప్రదేశ్ ఢ తెలంగాణ రాష్ట్రాలఅధ్యక్షులుదేవలూటి.శంకర్ శుక్రవారం న ఒక ప్రకటన లో హర్షం వ్యక్తం చేశారు..ఈ సందర్బంగా దేవలూటి శంకర్ మాట్లాడుతూ వైస్ ఛాన్సలర్స్ నియామకం లో రజకులకు సముచిత స్థానం కల్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ లకు రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఢ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్ ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు..రానున్న రోజుల్లో మరిన్ని ప్రభుత్వ నియామకాలలో రజకులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తారని ఆకాంక్షిస్తున్నట్టు ఆయన తెలిపారు.

## బిజెపి మైనార్టీ మోర్చా జాతీయ అధ్యక్షులను కలిసిన షేక్ షబానా..



శ్రీ చక్ర మార్కాపురనీ భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ భాష ప్రమాణ స్వీకార మహోత్సవానికి విజయవాడ భారతీయ జనతా పార్టీ కార్యాలయానికి వచ్చిన బిజెపి మైనార్టీ మోర్చా జాతీయ అధ్యక్షులు జమాల్ సిద్ధిక్యు ను బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ షబానా మర్యాదపూర్వకంగా కలిశారు..వారివురు మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు..ఈ సందర్బంగా షేక్ షబానా మాట్లాడుతూ మైనార్టీ మోర్చా జాతీయ అధ్యక్షులను కలవడం ఎంతో ఆనందంగా ఉందని షేక్ షబానా హర్షం వ్యక్తం చేశారు.

## జీఎస్టీ తగ్గింపు ప్రజలకు పెద్ద ఉపశమనం



కర్నూలు సభలో పాల్గొని ప్రధాని మోదీ కి కృతజ్ఞతలు తెలుపుకుందాం! బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి. ,మార్కాపురం,అక్టోబర్ 10 శ్రీ చక్ర:జీఎస్టీ స్లాబుల్లో భారీ తగ్గింపులు చేసి ప్రజలకు పెద్ద ఉపశమనం కల్పించిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 16న ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రానున్నారు..ఎన్డీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో కర్నూలులో మూడు లక్షల మందికి పైగా పాల్గొనేలా భారీ బహిరంగ సభనునిర్వహించేందుకు ఏర్పాట్లువేగంగజరుగుతున్నాయి..ఈ సందర్బంగా బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణల తర్వాత ప్రధాని మోదీ తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వస్తున్నారని వారికి ఘనంగా స్వాగతంపలుకుదామన్నారు.. మోదీ దేశ అభివృద్ధికి ప్రతినిత్యం కృషి చేస్తున్నారని జీఎస్టీ స్లాబుల్లో తీసుకొచ్చిన ఈ మార్పులు సాధారణ ప్రజలకు,వ్యాపార వర్గాలకు,చిన్న మరియు మధ్య తరగతి వ్యాపారులకు భారీ ఊరట కలిగించాయన్నారు..దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక కొత్త అధ్యాయం ప్రారంభమైంది అని అన్నారు. ప్రధాని మోదీ దూరదృష్టి, సమర్థమైన ఆర్థిక విధానాల ఫలితంగా నేటి భారత్ ప్రపంచ వేదికపై గర్వంగా నిలుస్తోందని తెలిపారు..ఈ జీఎస్టీ తగ్గింపులు ప్రజల దైనందిన జీవితంపై సానుకూల ప్రభావం చూపుతాయన్నారు..పౌరుల ఖర్చు భారాన్ని తగ్గించడంతో పాటు ఉత్పత్తి రంగం,సేవా రంగం రెండింటికీ కొత్త ఊపునిస్తాయని పేర్కొన్నారు..ఈ సంస్కరణలు 'సబ్కా సాథ్,సబ్కా వికాస్'ను ప్రతిబింబిస్తున్నాయి అన్నారు ఏలూరి.. జీఎస్టీ తగ్గింపు వల్ల ముఖ్యంగా రోజువారీ అవసరాల వస్తువులు,చిన్న వ్యాపారాల ఉత్పత్తులు, సేవా రంగం ఫీజులు,ఎలక్ట్రానిక్స్ వస్తువులు,గృహోపకరణాలు వంటి వాటిపై ప్రభావం చూపనుందని తెలిపారు..నూతన స్లాబ్ వ్యవస్థతో సామాన్య వినియోగదారులపై పన్ను భారమూ తగ్గనుందని చెప్పారు.ఈ నేపథ్యంలో కర్నూలు సభలో పాల్గొని ప్రధాని మోదీ కి మనము కృతజ్ఞతలు తెలుపుదాం అన్నారు..అలాగే ఈ సభను విజయవంతం చేసి ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక సానుకూల సందేశం దేశానికి పంపుదాం అని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు

## ఎవరెస్ట్ అవార్డు అందుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి



మార్కాపురం అక్టోబర్ 10 శ్రీ చక్రమార్కాపురం తమిళనాడులోని కోయంబత్తూరు నగరంలో ఎవరెస్ట్ అవార్డు అందుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఈ అవార్డు షేక్ మహబూబ్ వలి గారిని సామాజిక సేవ రంగంలో మంచి ప్రదర్శన చూపినందుకు ఈ అవార్డు ప్రధానం చేశారు. ఈ అవార్డు కోయంబత్తూరు మహిళ పోలీసు అధికారి మరియు తమిళ హీరోఅరబిండ్ అందించారు. డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారిది ఇది 104 వ అవార్డు.

### జవహర్ నవోదయ విద్యాలయం లో ఎన్ సి సి క్యాంపు నిర్వహణ

మార్కాపురం,అక్టోబర్ 10 శ్రీ చక్రతర్లుపాడు మండల పరిధిలోని కలుజువ్వల పాడు గ్రామం నందు గల జవహర్ నవోదయ విద్యాలయం నందు 09/ 10/2025 నుండి 18/10/2025 వరకు 34 'ం' బి ఎన్ ఎన్ సి సి ఒంగోలు వారి ఆధ్వర్యంలోని అూ- ఒబి అనీశ్రీ న మోహన్ ఎస్ ఎమ్ పుష్పరాజ్ మరియు ఏ ఎన్ ఓస్ ఆధ్వర్యంలో అంఅ - 9 క్యాంప్ గుంటూరు గ్రూపులోని వివిధ పాఠశాలలలో మరియు కళాశాలలోని ఎన్ సీ సీ విద్యార్థినీ విద్యార్థులు లకు క్యాంప్ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు..



## తెలుగు బాప్టిస్ట్ పాలెం చర్చిని ప్రారంభించిన సంఘ అధ్యక్షులు భూదాల కిష్టఫర్



మార్కాపురం అక్టోబర్ 10 శ్రీ చక్రమార్కాపురం పట్టణంలోని రాధాకృష్ణ థియేటర్ వద్ద గల తెలుగు బాప్టిస్ట్ పాలెం చర్చిని చర్చి అధ్యక్షులు భూదాల క్రిష్టఫర్ శుక్రవారం ఉదయం ప్రారంభించారు, మార్కాపురం పట్టణంలో మొందటిగా ఈ చర్చి నిర్మించామన్నారు, ఇప్పుడు పైన ఇంకో సంఘాన్ని కూడా ఏర్పాటు చేసి ప్రారంభించామని ఆయన తెలిపారు, ఈ సందర్భంగా మూడు రోజులు చర్చి ప్రతిష్ట ఆరాధన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి కార్యదర్శి వినుకొండ విల్సన్, కోశాధికారి మున్నంగి సామ్యూల్ జాన్, చర్చి పాస్టర్ మున్నంగి జార్జి బాబు, పట్టణంలోని క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంక్రాంతి నాటికి డీఎస్సీ...

విజయవాడ, అక్టోబరు 10,ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న వారికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరో గుడ్ న్యూస్ చెప్పారు. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, కళాశాల విద్య ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన డీఎస్సీ జనవరిలో నిర్వహించబోతున్నట్టు వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏటా డీఎస్సీ, టెట్ ఉంటాయని పునరుద్ఘాటించారు. ప్రతిఏటా డిఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీకి ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని మంత్రి నారా లోకేష్ మరోసారి ప్రకటించారు. ఈ ఏడాది నవంబర్ చివరి వారంలో టెట్, 2026 జనవరిలో డీఎస్సీ నోటిఫికేషన్, మార్చిలో డిఎస్సీ నిర్వహించి, టీచర్ పోస్టులను భర్తీకి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. టెట్, డిఎస్సీలకు అభ్యర్థులంతా సన్నద్ధం కావాలి సూచించారు. కొత్త డిఎస్సీ నిర్వహణ తర్వాత వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరేలా ప్రణాళిక అమలు చేస్తామన్నారు లోకేష్. 2026 జనవరిలో నోటిఫికేషన్, మార్చిలో డిఎస్సీ, స్పెషల్ డిఎస్సీ నిర్వహిస్తామన్నారు. విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలపై లక్ష్యసాధనకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అన్నారు. బేస్ లైన్ టెస్ట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 78మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను మెరుగైన విద్యాప్రమాణాలపై అధ్యయనానికి సింగపూర్ పర్యటనకు పంపించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. మెగా డీఎస్సీ పేరుతో ఇప్పటికే ఈ ఏడాది ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. కొత్త రిజర్వేషన్ల అమలులోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఏప్రిల్ 20న 16వేలకుపైగా పోస్టులతో తొలి నోటిఫికేషన్ ఇచ్చింది. చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తొలి రోజే డీఎస్సీ నియామక నోటిఫికేషన్ విడుదలకు సంబంధించి సంతకం చేశారు. కానీ రిజర్వేషన్ల అంశం ఇతర న్యాయ సమస్యలను పరిష్కరించుకొని ఏప్రిల్‌లో నోటిఫికేషన్ వచ్చింది. ఏప్రిల్‌లో వచ్చిన నోటిఫికేషన్‌కు జూన్‌లో పరీక్షలు పెట్టారు. నెల రోజుల పాటు పరీక్షలు నిర్వహించారు. అక్కడికి నెల రోజుల తర్వాత ఫలితాలు విడుదల చేసి నియామక ప్రక్రియను కూడా పూర్తి చేశారు. అమరావతిలో వేడుకగా కొత్త ఉపాధ్యాయులకు నియామక పత్రాలను కూడా అందజే?శారు. ఆ టైంలోనే ఏటా డీఎస్సీ ఉంటుందని నవంబర్‌లో టెట్ నోటిఫికేషన్ వేస్తున్నామని మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అన్నట్టుగానే అందుకు తగ్గ కార్యచరణ చేపట్టాలని అధికారులకు మంత్రి నారా లోకేష్ ఆదేశాలు జారీ చేశారు. మొన్న నోటిఫికేషన్‌లో మిగిలిన పోస్టులు, ఇంకా వివిధ పాఠశాలల్లో ఉన్న ఖాళీల గుర్తించాల్సి ఉంది. ఈసారి భారీ స్థాయిలో పోస్టులు ఉండకపోవచ్చని అధికారులు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగులకు త్వరలోనే గుడ్‌న్యూస్ అందించే అవకాశం ఉంది. ఈ మేరకు రాష్ట్రంలో పోలీసు డిపార్ట్‌మెంట్‌లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ విభాగాల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వు, స్పెషల్ ఆర్మ్‌డ్ రిజర్వు, ఏపీఎస్‌సీ, సీపీఎల్, పీటీఓ, కమ్యూనికేషన్స్‌లో.. ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పోలీసు విభాగంలో ఖాళీల వివరాలకు సంబంధించిన లేఖను ఇప్పటికే డీజీపీ.. ప్రభుత్వానికి పంపించారు. ఆ వివరాలు పరిశీలించిన తర్వాత ప్రభుత్వం అనుమతి ఇస్తే.. పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.రాష్ట్ర ప్రభుత్వానికి డీజీపీ కార్యాలయం పంపించిన లేఖలో ఖాళీల వివరాలను ప్రస్తావించింది. ఈ ఏడాది? ఆగస్టు 31వ తేదీ వరకు ఉన్న ఖాళీలని అందులో వెల్లడించారు. దాని ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ పోలీసు విభాగంలో.. సివిల్ పోలీస్ ఫోర్స్‌లో 315 ఎస్సైలు, 3580 సివిల్ కానిస్టేబుల్, 96 ఆర్ఎస్ఐ, 2520 ఏపీఎస్పీ కానిస్టేబుళ్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపింది. ఈ పోస్టుల నియామకాలకు అనుమతించాలని విజ్ఞప్తి చేసింది. అయితే ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. రాష్ట్రంలో పోలీస్ ఉద్యోగాల రిక్రూట్‌మెంట్‌కు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.ఆంధ్రప్రదేశ్‌లో రోజురోజుకూ నేరాలు పెరుగుతున్నాయని ప్రభుత్వానికి రాసిన లేఖలో డీజీపీ పేర్కొ?న్నారు. నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో నేరాలు పాల్పడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను పటిష్టం చేయాలంటే.. పోలీస్ ఫోర్స్ అవసరమని అన్నారు. అందుకోసం ఖాళీలను సాధ్యమైనంత త్వరగా భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా నిరుద్యోగుల గరిష్ఠ వయోపరిమితి పెంచింది. న్-యూనిఫాం సర్వీస్‌ల్లో పోస్టులకు.. గరిష్ఠ వయోపరిమితిని 34 నుంచి 42 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీని ప్రకారం.. ఇప్పుడు 42 ఏళ్ల వరకు కూడా ఈ ఉద్యోగాలకు అప్లై చేసుకోవచ్చు.యూనిఫాం పోస్టులకు రెండేళ్లు వయోపరిమితి పెంచింది. ఈ సడలింపు వచ్చే ఏడాది సెప్టెంబర్ 30 వరకు వర్తించనున్నట్లు తెలిపింది. ఏపీపీఎస్సీ, ఇతర నియామక సంస్థల ద్వారా జరిగే నియామకాలకు ఇది వర్తిస్తుందని సర్కార్ పేర్కొంది. అయితే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో చాలా మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడనున్నాయి. అందులో ముఖ్యంగా, వయసు కారణంగా ఉగ్యోగాలు అనర్హులుగా ఉన్నవారు.. ఈ వయోపరిమితి పెంపుతో మళ్లీ దరఖాస్తు చేసుకో వచ్చు. అలాంటి వారికి ఇది ఒక గొప్ప అవకాశం అని చెప్పాలి.

## ఎండపల్లి బాణసంచా తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు



కోటవురట్ల, అక్టోబర్ 10(శ్రీ చక్ర ):కోటవురట్ల మండలం ఎండపల్లి గ్రామంలో బాణసంచా తయారీ కేంద్రాన్ని ఎమ్మార్వో తిరుమల బాబు, ఎస్ఐ రమేశ్ అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. ఇటీవల కోనసీమలో మందుగుండు తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాదాన్ని వారువివరించారు.నిబంధనలుతప్పనిసరిగా పాటించాలన్నారు. మందుగుండు సామగ్రి తయారు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలి



నర్సీపట్నం, అక్టోబర్ 10(శ్రీ చక్ర):నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం వై జంక్షన్ నుంచి జోగినాథునిపాలెం వెళ్లే రోడ్డులో ఆ గ్రామ సమీపంలో రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని జనసేన పార్టీ నాయకులు అప్పన దొరబాబు కోరారు. ఇక్కడ పెద్ద గొయ్యిలో ఏర్పడటంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని దొరబాబు పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం ఈ గొయ్యిను పరిశీలించారు. జనసేన నాయకులు ఫిర్యాదు మేరకు ఆర్అండ్ బి ఏఇ నాయుడు అక్కడికి చేరుకున్నారు. ఈ రోడ్డుకు నిధులు కేటాయించారని, త్వరలోనే పనులు చేపడతామని ఏఈ జనసేన నాయకులు దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా తాత్కాలిక మరమతులైన చేపట్టాలని నాయకులు ఏఈని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాయకులు మారిశెట్టి రాజా, తాతబాబు, సమిరెడ్డి కిరణ్, పోతల గణేష్, సుకల నాని, లోకారపు ఈశ్వర్, చల్ల చిట్టిబాబు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కుటుంబ సురక్ష పథకం చెక్కును అందజేసిన జిల్లా గవర్నర్



శ్రీ చక్ర మార్కాపురంమార్కాపురంలో వాసవి కుటుంబ సురక్ష పథకం చెక్కును వాసవి క్లబ్స్ డిస్టిక్ వి. 207ం జిల్లా గవర్నర్ గంగిశెట్టి కిరణ్ కుమా వారి ఆధ్వర్యంలో వాసవి కుటుంబ సురక్ష పథకం చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారుకార్యక్రమం. పాల్గొన్నవారురీజియన్-1 పరిధిలో మార్కాపురం వాసవి వనిత క్లబ్ సభ్యులుబికేఎస్పినెంబర్.11 668గల సభ్యులు పెసల. బాలమ్మ మరణించడం జరిగినది.వారి వారసులు పెసల.రవికుమార్ పేరు మీద 403800=00 రూపాయల చెక్ వారికి అందజేయడంజరిగినది. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు నిర్వహించిన ఈ వాసవి కుటుంబ సురక్ష పథకం ద్వారా మాకు చెక్ అందజేసినందుకు సంతోషంగా ఉందని కుటుంబ సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఐ ఇ సిఆఫీసర్ వాసవియన్ గోల్డెన్ స్టార్ సురే.ఉమాదేవి , జిల్లా గవర్నర్ వాసవియన్స్ గోల్డెన్ స్ట కే కేసి జిఎఫ్ గంగిశెట్టి కిరణ్ కుమార్, క్యాబినెట్సర్వీసెస్సెక్రెటరీసూరే.సురే ంద్రరీజియన్చైర్మన్నారాయణనీ. వెంకటేశ్వర్లు , వానవి వనిత క్లబ్ ప్రెసిడెంట్పరుచూరిధనలక్ష్మి, సెక్రటరీ టంగుటూరి కళ్యాణి,ట్రెజరర్ తటవర్తి ఆదిలక్ష్మి,వాసవి మెంబెర్ అచ్చుతరామకృష్ణఈపాల్గొన్నారు.జిల్లా నాయకులు సురే.ఉమాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆర్య వైశ్యులు వాసవి క్లబ్స్ లో సభ్యులుగా ఉండడం వల్ల ఎన్నో రకాల సహాయ సహకారాలు పొందవచ్చు అని సూచించారు, అలాగే వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారు నిర్వహించు అన్ని రకాల పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు అని తెలియజేశారు.

# స్పోర్ట్స్ న్యూస్

# దేశవాళీ క్రికెట్‌లో రోహిత్, కోహ్లీ.. తప్పదు అక్కడ ఉన్నది గంభీర్!

టీమిండియా సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ దేశవాళీ క్రికెట్ ఆడుతారనే వార్తలు వస్తున్నాయి. వన్డేల్లో కొనసాగాలంటే వారు కచ్చితంగా దేశవాళీ వన్డే టోర్నీ అయిన విజయ్ హజారే ట్రోఫీలో బరిలోకి దిగాల్సిందేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది. టెస్ట్, టీ20లకు వీడ్కోలు పలికిన రోహిత్, కోహ్లీ కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా సన్నదమవుతున్నారు. ఇప్పటికే టీమిండియా ఫిట్‌నెస్ టెస్ట్‌లను క్లియర్ చేసి ఆస్ట్రేలియా పర్యటనకు సిద్దమయ్యారు.రోహిత్ శర్మ కూడా 20 కిలోల బరువు తగ్గి సన్నగా మారిపోయాడు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. అందులో భాగంగానే అతను బరువు తగ్గి ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టాడు. వన్డే ప్రపంచకప్ 2027కు మరో రెండేళ్ల సమయం ఉంది. కానీ ఈ సమయంలో టీమిండియా ఆడే వన్డేలు చాలా తక్కువ. ఈ క్రమంలోనే కోహ్లీ, రోహిత్‌లు అప్పటి వరకు జట్టులో కొనసాగుతారా? అనే సందేహాలు మొదలయ్యాయి. ఈ కారణంతోనే కెప్టెన్సీ మార్పు చేశామని భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ కూడా వెల్లడించాడు.ఒకవేళ కోహ్లీ, రోహిత్ శర్మ వన్డే ప్రపంచకప్ ఆడాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందే. వచ్చే ఏడాది న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ముందు వారు విజయ్ హజారే ట్రోఫీ ఆడాల్సి ఉ



ంటుంది. గేమ్ టైమ్ పొందడం కోసం వారు బరిలోకి దిగాల్సి ఉంటుంది. కనీసం మూడు, నాలుగు మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉంది. సౌతాఫ్రికాతో సిరీస్ ముగిసిన తర్వాత న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ముందు ఐదు వారాల విశ్రాంతి లభించనుంది. ఈ సమయంలోనే విజయ్ హజారే ట్రోఫీ జరగనుంది. ఈ సమయంలో ఢిల్లీ, ముంబై జట్లు కనీసం 6 మ్యాచ్‌లు ఆడనున్నాయి.'డిసెంబర్ 6న వైజాగ్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగే ఆఖరి వన్డేకు, జనవరి 11న న్యూజిలాండ్‌తో తొలి మ్యాచ్‌కు మధ్య ఐదు వారాల సమయం ఉంది. డిసెంబర్ 24న విజయ్ హజారే టోర్నీ ప్రారంభమవుతుంది. ముంబై ఆరు రౌండ్లు ఆడనుండగా.. రోహిత్ కనీసం మూడు మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడు. కోహ్లీ కూడా అంతే'అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.ఒకవేళ విరాట్ కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీ ఆడితే.. 15 ఏళ్ల తర్వాత తొలి లిస్ట్-ఏ గేమ్ ఆడుతాడు. కోహ్లీ తన ఆఖరి లిస్ట్ ఏ మ్యాచ్‌ను ఢిల్లీ తరఫున 2010లో ఆడాడు. రోహిత్ శర్మ మాత్రం 2018లో చివరిసారిగా విజయ్ హజారే ట్రోఫీ ఆడాడు. గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్ ఉన్నాడు కాబట్టి.. జట్టులో కొనసాగాలంటే రోహిత్ అయినా కోహ్లీ అయినా దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందేనని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

## చరిత్ర సృష్టించిన జస్‌ప్రీత్ బుమ్రా.. 93 ఏళ్లలో ఒకే ఒక్కడు!

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. 93 ఏళ్ల భారత క్రికెట్ చరిత్రలోనే మూడు ఫార్మాట్లలో 50 మ్యాచ్‌లు ఆడిన ఏకైక ఇండియన్ పేసర్‌గా నిలిచాడు. శుక్రవారం వెస్టిండీస్‌తో ఢిల్లీ వేదికగా ప్రారంభమైన రెండో టెస్ట్‌తో బుమ్రా ఈ ఫీట్ సాధించాడు. బుమ్రాకు ఇది 50వ టెస్ట్ మ్యాచ్. బుమ్రా ఇప్పటి వరకు 75 టీ20లు, 89 వన్డేలు, 50 టెస్ట్‌లు ఆడాడు. ఓవరాల్‌గా ఈ ఘనత సాధించిన ఏడో భారత ఆటగాడిగా బుమ్రా నిలిచాడు.మూడు ఫార్మాట్లలో 50 మ్యాచ్‌లు ఆడిన భారత ఆటగాళ్ల జాబితాలో ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, కేఎల్ రాహుల్‌లు బుమ్రా కన్నా ముందున్నారు. టెస్ట్‌ల్లో ఏడుగురు భారత పేసర్లు మాత్రమే 50 ప్లస్ టెస్ట్ మ్యాచ్‌లు ఆడారు. ఈ జాబితాలో 131 మ్యాచ్‌లతో కపిల్ దేవ్ అగ్రస్థానంలో ఉండగా.. ఇషాంత్ శర్మ(105), జహీర్ ఖాన్(92), మహమ్మద్ షమీ(64), జవగళ్ శ్రీనాథ్(67), ఉమేశ్ యాదవ్(57) జస్‌ప్రీత్ బుమ్రా కంటే ముందున్నారు. ఇప్పటి వరకు బుమ్రా 93 టెస్ట్ ఇన్నింగ్స్‌ల్లో 222 వికెట్లు తీసాడు. ఇందులో 15 సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు.టాస్ గెలిచిన శుభ్‌మన్ గిల్.. నవ్వు ఆపుకోలేకపోయిన



గంభీర్!వీడియోటాస్ గెలిచిన శుభ్‌మన్ గిల్.. నవ్వు ఆపుకోలేకపోయిన గంభీర్!వీడియోవెస్టిండీస్‌తో రెండో టెస్ట్‌లో టీమిండియా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. టెస్ట్ సారథిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గిల్ టాస్ గెలవడం ఇదే తొలిసారి. వరుసగా గత 6 మ్యాచ్‌ల్లో గిల్ టాస్ ఓడాడు. ఇంగ్లండ్ పర్యటనతో కెప్టెన్సీ కెరీర్ ప్రారంభించిన గిల్.. అక్కడ ఐదు మ్యాచ్‌లకు ఐదింటిలోనూ టాస్ ఓడిపోయాడు. వెస్టిండీస్‌తో అహ్మదాబాద్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లోనూ టాస్ గెలవలేకపోయాడు. తాజా మ్యాచ్‌లో టాస్ గెలిచి పరాజయాల పరంపరకు బ్రేక్ వేసాడు.ఈ మ్యాచ్‌లో ఎలాంటి మార్పులు లేకుండా విన్నింగ్ కాంబినేషన్‌తోనే బరిలోకి దిగింది. ఈ మ్యాచ్‌లో టీమిండియాకు శుభారంభం దక్కింది. ఓపెనర్లు కేఎల్ రాహుల్(38), యశస్వి జైస్వాల్(40) తొలి వికెట్‌కు 58 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు. వారికన్ బౌలింగ్‌లో రాహుల్ స్టంపౌట్ అయినా.. సాయి సుదర్శన్(16 బ్యాటింగ్)తో కలిసి యశస్వి జైస్వాల్(40) మరో వికెట్ పడకుండా తొలి సెషన్ ముగించాడు. దాంతో టీమిండియా 94/1 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.

## డేటింగ్ రూమర్స్.. గర్ల్‌ఫ్రెండ్‌తో తొలిసారి కెమెరాకు చిక్కిన హార్ధిక్ పాండ్యా..

స్టార్ క్రికెటర్, టీమ్ ఇండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా ఇటీవలే తరచూ వార్తల్లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. భార్య నటాషాతో విడాకుల అనంతరం హార్దిక్ మళ్లీ డేటింగ్‌లో ఉన్నారంటూ కొంతకాలంగా తెగ ప్రచారం జరుగుతోంది. మోడల్, నటి మహియెకా శర్మ తో డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ఇప్పుడు పాండ్యా మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాడు. రూమర్డ్ గర్ల్‌ఫ్రెండ్ మహియెకాతో పాండ్యా చెట్టాపట్టాలేసుకొని తిరుగుతున్నాడు. తాజాగా వీరిద్దరూ ముంబై ఎయిర్‌పోర్ట్ లో కెమెరాకు చిక్కారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఇక విడాకుల అనంతరం మహియెకాతో హార్దిక్ పాండ్యా కనిపించడం ఇదే తొలిసారి. దీంతో డేటింగ్ వార్తలు నిజమే అంటూ నెటిజన్లు చెప్పుకుంటున్నారు.నటాషాతో విడాకులు ప్రకటించిన అనంతరం పాండ్య బ్రిటీష్ సింగర్ జాస్మిన్ వాలియాతో కొన్నిరోజులు డేటింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇది కూడా కొన్నిరోజులకే బ్రేకప్ అవ్వగా.. తాజాగా మహియెకా శర్మతో డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వైరలవుతున్నాయి. మొదటగా ఈ పుకార్లు రెడిట్ అనే సోషల్ మీడియా ద్వారా ప్రారంభం అయ్యాయి. ఇందులో ఒక పోస్ట్‌లో మహియెకా షేర్ చేసిన ఒక సెల్ఫీ బ్యాక్‌గ్రౌండ్‌లో ఒక వ్యక్తి బ్లర్‌గా కనిపించాడు. అయితే అతడు హార్దిక్ పాండ్యానే అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అంతేగాకుండా మహియెకా పోస్ట్‌లలో ఎక్కడో హార్దిక్ జెర్సీ నంబర్ 33 కనిపించడాన్ని కూడా ఒక యూజర్ గుర్తించారు. మరోవైపు ఈ వార్తలకు మరింత బలం చేకూరుస్తూ.. హార్దిక్, మహియెకా ఇద్దరూ



ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు ఫాలో అవుతున్నారని అభిమానులు గమనించారు. కొన్ని ఫోటోలలో ఇద్దరూ ఒకే రకమైన బాత్‌రోబ్ ధరించినట్లు కూడా గుర్తించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను కూడా నెటిజన్లు సోషల్ మీడియాలో బయటపెట్టారు. ఆసియా కప్ కోసం హార్దిక్ దుబాయ్‌లో ఉన్న సమయంలో మహియెకా కూడా అక్కడికి వెళ్లినట్లు వార్తలు రావడంతో ఈ పుకార్లు మరింత పెరిగాయి. ఇప్పుడు తొలిసారి ఇద్దరూ జంటగా కనిపించడం ఆ రూమర్స్‌కు బలం చేకూర్చింది.

## యశస్వీ శతక గర్జన.. భారీ స్కోర్ దిశగా టీమిండియా



తొలి టెస్టులో వెస్టిండీస్‌ను చిత్తుగా ఓడించిన భారత్ రెండో టెస్టులోనూ భారీ స్కోర్ దిశగా సాగుతోంది. యశస్వీ జైస్వాల్(162 నాటౌట్) సెంచరీతో గర్జించగా.. సాయి సుదర్శన్ (87) అర్ధ శతకంతో మెరిశాడు. విండీస్ బౌలర్లను కాచుకున్న ఈ ఇద్దరూ రెండో వికెట్‌కు రన్స్ జోడించారు. శతకానికి చేరువైన సుదర్శన్ ఎల్బీ డబ్ల్యూగా వెనుదిరగడంతో పర్యాటక జట్టు ఆటగాళ్లు ఊపిరి పీల్చుకున్నారు.ప్రస్తుతం మూడో సెషన్‌లో యశస్వీకి జతగా శుభ్‌మన్ గిల్(19) ఆడుతున్నారు. ఈ ద్వయం ఇప్పటికే 51 రన్స్ రాబట్టింది. టీమిండియా స్కోర్.. 306/2. మరో నాలుగో ఓవర్లు మిగిలి ఉన్నాయంతే. వికెట్ కోసం విండీస్ బౌలర్లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ, ఫలితం కనిపించడం లేదు

## వెస్టిండీస్‌తో రెండో టెస్ట్.. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్



ఢిల్లీ: స్వదేశంలో వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండు మ్యాచ్ టెస్ట్ సిరీస్ క్లీన్ స్వీప్‌పై టీమ్‌ఇండియా (ఎఔఆ లబ చిఎ) గురిపెట్టింది. ఇప్పటికే అహ్మదాబాద్‌లో ముగిసిన మొదటి టెస్టులో ఘన విజయం సాధించిన భారత్.. ఈ మ్యాచ్‌లోనూ గెలిచి ఐసీసీ వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్స్ 2025–27 సైకిల్‌లో పాయింట్లను పెంచుకునేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో.. టాస్ గెలిచిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. దీంతో జైస్వాల్, రాహుల్ మరోసారి జట్టుకు శుభారంభాన్ని అందించనున్నారు.ఢిల్లీ టెస్టులో అందరి చూపు ఇద్దరు యువ ఆటగాళ్ల మీదే నిలిచింది. తమిళనాడు బ్యాటర్ సాయి సుదర్శన్, తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డిపై భారీ అంచనాలు పెట్టుకున్న టీమ్ మేనేజ్‌మెంట్.. ఢిల్లీలో ఈ ఇద్దరూ మెరుగైన ప్రదర్శన చేయాలని ఆశిస్తున్నది. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తున్న సాయి.. ఇప్పటిదాకా ఆడిన ఏడు ఇన్నింగ్స్‌లలో 147 రన్స్ మాత్రమే చేశాడు. కానీ కెప్టెన్ గిల్, కోచ్ గంభీర్.. సాయి సామర్థ్యంపై నమ్మకముంచి పదేపదే అవకాశాలిస్తున్న నేపథ్యంలో అతడు ఇకనైనా నిరూపించుకోవడం అవశ్యకం. ఇంగ్లండ్‌లో కాస్తో కూస్తో ఫర్వాలేదనిపించిన అతడు అహ్మదాబాద్ టెస్టులో 7 రన్స్ మాత్రమే చేసి నిరాశపరిచాడు.మరోవైపు ఆల్‌రౌండర్ కోటాలో జట్టులోకి వచ్చిన నితీశ్ రెడ్డి.. తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి ఇది మంచి అవకాశం. తొలి టెస్టులో అతడికి బ్యాటింగ్ చేసే అవకాశం రాకపోయినా బౌలింగ్‌లో 4 ఓవర్లే వేశాడు. రెండో టెస్టులో నితీశ్‌ను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు పంపడమే గాక ఎక్కువ ఓవర్లు వేయించాలని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తున్నది. ఇక జైస్వాల్, గిల్‌తో పాటు తొలి టెస్టు శతకవీరులు రాహుల్, వికెట్ కీపర్ జురెల్, ఆల్‌రౌండర్ జడేజాతో భారత జట్టు బ్యాటింగ్ లైనప్ పటిష్టంగా ఉంది. బుమ్రా, సిరాజ్ పేస్ బాధ్యతలు మోయనుండగా జడ్డూ, కుల్‌దీప్, వాషింగ్టన్‌తో స్పిన్ విభాగం పటిష్టంగా ఉంది.తొలి టెస్టులో దారుణంగా ఓడిన విండీస్.. ఢిల్లీలో అయినా భారత్‌కు ఎదురునిలుస్తుందా? అన్నది చూడాలి. మొదటి టెస్టులో ఆ జట్టు బ్యాటర్లలో ఒక్కరైనా కనీసం 40 పరుగుల మార్కునైనా అందుకోలేదు. మరి ఈ మ్యాచ్‌లో అయినా కరీబియన్ బ్యాటర్లు భారత బౌలర్ల జోరుకు అడ్డుకట్ట వేస్తారా? లేక గత మ్యాచ్ మాదిరిగానే దాసోహమవుతారా? అన్నది ఆసక్తికరం.భారత జట్టు: జైస్వాల్, రాహుల్, సాయి సుదర్శన్, గిల్, జురెల్, జడేజా, నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్‌దీప్ యాదవ్, బుమ్రా, సిరాజ్.

## తండ్రి స్ఫూర్తితో క్రికెటర్‌గా.. వరల్డ్ కప్‌లో టీమిండియా ఫినిషర్‌గా

స్వదేశంలో జరుగుతున్న మహిళల వన్డే వరల్డ్ కప్‌లో భారత జట్టు వరుసగా రెండు విజయాలు నమోదు చైసింది. ఉత్కంఠగా సాగిన మూడో మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా చేతిలో ఓడింది. పాక్‌పై, సఫారీలపై టాపార్డర్ చితక్కొట్టలేదు. మిడిలార్డర్ బ్యాటర్లు దంచేయలేదు. అయినా సరే హర్మన్‌ప్రీత్ కౌర్ సేన పోరాడగలిగే స్కోర్లతో సాధిచండానికి కారణం రీచా ఘోష్ కొంతకాలంగా భారత జట్టు విజయాల్లో కీలకమవుతున్న రీచా ప్రపంచకప్‌లో విధ్వంసక ఆటతో విరుచుకుపడుతోంది.విశాఖపట్టణంలో దక్షిణాఫ్రికా బౌలర్లను ఊచకోత కోస్తూ టీమిండియాకు భారీ స్కోర్ అందించిన రీచా.. వెయ్యి పరుగుల మైలురాయిని అధిగమించింది. అత్యంత వేగంగా వెయ్యి పరుగుల క్లబ్‌లో చేరిన భారత మొదటి మహిళ క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. ఎనిమిదో



స్థానంలో ఆడుతూ.. 94 రన్స్‌తో మరో రికార్డు తన పేరిట రాసుకుందీ యంగ్‌స్టర్. దూకుడే మంత్రగా భారత జట్టు హ్యాట్రిక్ విజయాల్లో కీలమైన రీచా గురించి ఆసక్తికర విషయాలివి.బౌలర్ల పాలిట విలన్‌గా మారిన రీచా ఘోష్ క్రికెటర్ అవ్వాలనుకోవడానికి కారణం ఆమె తండ్రి మనబేంద్ర. ఆయన ఒక క్రికెటర్ ఆ తర్వాత అంపైర్‌గానూ సేవలందించారు. తండ్రి క్లబ్ మ్యాచ్‌లు ఆడడం చూసినన రీచా నాలుగేళ్ల వయసులోనే ఆటపై ఇష్టం పెంచుకుంది. పెద్దయ్యాక నాన్నలా క్రికెటర్ అవ్వాలనుకుంది. కూతురి ఆసక్తిని గమనించి తొలి గురువుగా మారారు మనబేంద్ర. సిలిగురిలోని భగత్ అనే క్రికెట్ క్లబ్‌లో రీచాను చేర్పించిన ఆయన.. అక్కడ అబ్బాయిలతో కలిసి క్రికెట్ ఆడించేవారు.

# బరువు తగ్గలన్నా, డయాబెటిస్ కంట్రోల్ కావాలన్నా ఈ సీడ్స్ తినండి చాలు!




ఫ్లాక్స్ సీడ్స్.. ఈ మధ్యకాలంలో మన ఆరోగ్యానికి దోహదం చేసే గింజలలో ఒకటిగా వీటిని ప్రధానంగా సూచిస్తున్నారు. ఈ ఫ్లాక్స్ సీడ్స్ లో మన శరీరానికి కావలసిన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. చూడడానికి నల్లగా చిన్నగా ఉన్నప్పటికీ ఇవి మన ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతిరోజు మనం ఒక స్పూన్ ఫ్లాక్స్ సీడ్స్ ను తింటే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అవిసె గింజలతో హాయ్ కొలెస్ట్రాల్ కు చెక్ చాలామంది ఇటీవల హై కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. బాడ్ కొలెస్ట్రాల్ , ట్రై గ్లిజరైడ్ సమస్యతో బాధపడుతున్న వారికి అవిసె గింజలు ఎంతో బాగా ఉపయోగపడతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అధిక కొలెస్ట్రాల్ తో గుండెజబ్బుల బారిన పడే ప్రమాదం ఉన్న నేపథ్యంలో కొలెస్ట్రాల్ తగ్గడానికి ఈ గింజలను ఉపయోగిస్తే మంచిదని సూచిస్తున్నారు. నక్కతోక తొక్కినట్టు ఈ రాశులవారికి సంపదల వెల్లువ మొదలైందన్న బుధుడు! అవిసె గింజలతో దీర్ఘకాలిక వ్యాధుల నుండి రక్షణ అవిసె గింజలలో ఫైబర్ తో పాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉండడం వల్ల అవిసె గింజలు కొలెస్ట్రాల్ సమస్యను తగ్గిస్తాయని చెబుతున్నారు. అంతేకాదు అవిసె గింజల్లో ఎక్కువగా ప్రోటీన్, ఫైబర్ ఉండడం వల్ల ఇవి దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించడంలో కూడా సహాయం చేస్తాయని చెబుతున్నారు. బరువు తగ్గాలన్నా బెస్ట్ ఆప్షన్ అవిసె గింజల్లో ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి మన బరువు తగ్గడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. ప్రతిరోజు మనం రెండు స్పూన్ల అవిసె గింజలను తీసుకుంటే మన శరీరానికి కావలసిన ఫైబర్ చక్కగా అందుతుంది. ఇది మన జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేసి మలబద్ధకాన్ని నివారిస్తుంది.కళావతి, శరత్ మధ్య సంబంధం ఏమిటి..! 5 5 5 5 అవిసె గింజలతో ఈ ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఇక డయాబెటిస్ సమస్యలతో బాధపడేవారు ఫ్లాక్స్ సీడ్స్ తీసుకుంటే రక్తంలో షుగర్ లెవెల్స్ కంట్రోల్ అవుతాయి. ఈ సీడ్స్ లో ఉండే లిగ్నాన్స్ శరీరంలో క్యాన్సర్ కణాలను పెరగకుండా నిరోధిస్తాయి. మనకు పెద్ద పేగు క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ రాకుండా అడ్డుకుంటాయి. తరచూ అవిసె గింజలను తినడం వల్ల జుట్టుకి ఆరోగ్యం చేకూరుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. మహిళలలో హార్మోన్ అసమతుల్యత తగ్గుతుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న అవిసె గింజలను తప్పనిసరిగా ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచిది.

# అసలు ఇడ్లీ ఎక్కడ నుంచి వచ్చిందో తెలుసా..?

డ్లీ అనే పదం వినగానే మన నోళ్ళలో నీరు వదలడం సహజం. మెత్తటి, తెల్లటి ఇడ్లీలు, చట్నీ, సాంబార్‌తో కలిపి మన భోజనాన్ని ఎంతో రుచికరంగా మారుస్తాయి. కానీ, ఈ రుచికరమైన ఆహారం ఎక్కడి నుంచి వచ్చిందో చాలా మందికి తెలియదు.ఇడ్లీల మూలాల గురించి ఖచ్చితమైన చారిత్రక ఆధారాలు లభించకపోయినా, అనేక పరిశోధనలు దక్షిణ భారతదేశం, ముఖ్యంగా తమిళనాడులో ఇడ్లీలు ఉద్భవించాయని సూచిస్తున్నాయి. సంస్కృతం, తమిళం వంటి పురాతన భాషలలోని గ్రంథాలలో ఇడ్లీల గురించి ప్రస్తావనలు ఉన్నాయి. తమిళ సాహిత్యంలో ఇడ్లీలను 'ఇడలి' అని పిలుస్తారు. ఇడ్లీ తయారీకి ఉపయోగించే పదార్థాలు – అరటిపిండి, పప్పులు – ద్రావిడ సంస్కృతిలో ప్రధాన ఆహార పదార్థాలు.వ్యాపార మార్గాల ద్వారా ఇడ్లీలు దక్షిణ భారతదేశం నుంచి ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి.ఇడ్లీలు ప్రాంతం, రుచికి అనుగుణంగా వివిధ రకాలుగా తయారు చేస్తారు.ఉప్మా మిశ్రమంతో



తయారు చేసే ఇడ్లీలు.రవ్వతో తయారు చేసే ఇడ్లీలు.కర్ణాటకలో ప్రసిద్ధమైన, తీపి మరియు పులుపు రుచుల కలయికతో తయారు చేసే ఇడ్లీలు. ఏప్రిల్ తర్వాత హైదరాబాద్ నుంచి మీరు రాజమండ్రి, వైజాగ్ ఎలా వెళతారు? ఇడ్లీలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి.ఇడ్లీలు మెత్తగా ఉండటం వల్ల జీర్ణం కావడానికి సులభంగా ఉంటాయి.పప్పులు ఉండటం వల్ల ఇడ్లీలు మంచి ప్రోటీన్ మూలం.గోధుమ పిండి ఉండదు కాబట్టి గ్లూటెన్ అలర్జీ ఉన్నవారు కూడా ఇడ్లీలు తినవచ్చు.ఇడ్లీలు భారతీయ వంటలలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఆక్రమించాయి. దక్షిణ భారతదేశంలో ఉద్భవించిన ఇడ్లీలు ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయి. ఇడ్లీలు రుచికరమైనవి మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైనవి కూడా.

# బార్లీ నీళ్ళతో మీ బాడీలో మిరాకిల్స్ జరుగుతాయ్!

మన శరీరానికి పోషకాలు అందించే వాటిలో సహజసిద్ధమైన ఔషధం లాంటిది బార్లీ. బార్లీ శరీరంలోని వేడిని తగ్గించి తక్షణ శక్తిని అందిస్తుంది . ఇందులో ఉండే పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. బార్లీలో క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, రాగి, జింక్ వంటి ఖనిజ లవణాలతో పాటు విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. బార్లీ నీళ్ళతో బోలెడు హెల్త్ బెనిఫిట్స్ బార్లీ గింజలు గుండె జబ్బులు రాకుండా కాపాడుతాయి. మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. మన శరీరంలో అధిక మొత్తంలో ఉన్న నీటిని బార్లీ గింజలు తొలగిస్తాయి. మనకు మూత్ర సంబంధిత వ్యాధులు రాకుండా చేస్తాయి. బార్లీ గింజలను లేత గోధుమ వర్ణం వచ్చేవరకు వేయించుకొని పొడిచేసుకుని ఆ పొడిని మూడుకప్పుల నీళ్లలో రెండు చెంచాల మేర వేసి, ఉండలు కాకుండా కలిపి పది నిమిషాలు ఉడికించి చల్లార్చుకోవాలి. చిరంజీవి వల్లే నా కొడుకు హీరో అవలేదు... సినిమా ఆపించి కుట్ర చేశాడు బార్లీ నీళ్ళతో ఈ రోగాలకు చెక్ ఆ నీళ్ళను వడగట్టుకుని అందులో పావు గ్లాసు పలుచని మజ్జిగ చిటికెడు ఉప్పుతో కలిపి తీసుకుంటే బార్లీ నీళ్లు చాలా ప్రయోజనాలను ఇస్తాయి. డయాబెటిస్ పేషెంట్లకు బార్లీ నీళ్లు ఒక వరం లాంటిదని చెప్పవచ్చు. బార్లీ నీళ్లు తాగిన వారికి షుగర్ కంట్రోల్ లోకి వస్తుంది. ఇక బార్లీ నీళ్లలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండడం వల్ల ఇది మన శరీరంలోని టాక్సిన్స్ ను బయటకు పంపుతుంది . బార్లీ నీళ్ళు మంచి డిటాక్స్ డ్రింక్ బార్లీ నీళ్ళు మంచి డిటాక్స్ డ్రింక్ లాగా ఇది పనిచేస్తుంది. బార్లీ లోని యాంటీ ఆక్సిడెంట్లు అధిక బ్లడ్ షుగర్ లెవెల్స్ ను తగ్గిస్తాయి. అంతేకాదు బార్లీలో ఉండే టోకోఫెరోల్ అనే సమ్మేళనం మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ చేరకుండా రక్షణ నిస్తుంది. చెడు కొలెస్ట్రాల్ కంట్రోల్ చేసే శక్తి ఉన్న బార్లీ నీళ్ళకు బరువును తగ్గించే గుణం ఉంది. బార్లీ నీళ్లు తాగడం వల్ల బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది.

# ఉదయాన్నే లేవగానే టీ తాగుతున్నారా? అయితే ఇవి తప్పక తెలుసుకోండి!

చాలా మంది ఉదయాన్నే నిద్ర లేచిన వెంటనే ముఖం కూడా కదగకుండా బెడ్ టీ లు తాగుతూ ఉంటారు. అది వాళ్లకు ప్రతీరోజూ ఒక అలవాటుగా ఉంటుంది. అయితే ఉదయం ముఖం కూడా కదగకుండా వేడి వేడి పొగలు కక్కే టీ తాగటం మంచిదేనా? అంటే మంచిది కాదని చెప్తున్నారు వైద్య నిపుణులు. ఇలా ప్రతీ రోజూ ఉదయాన్నే టీ తాగటం మన ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపిస్తుందని చెప్తున్నారు. ఖాళీ కడుపుతో టీ అస్సలు తాగకూడదు ఎవరూ పొరబాటున కూడా ఖాళీ కడుపుతో టీ అస్సలు తాగకూడదు. ఇది మన ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది . ఇలా టీ తాగటం కారణంగా గుండెల్లో మంట, ఎసిడిటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. టీ ఎక్కువగా తాగటం కారణంగా అనేక వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుంది. టీ లో కెఫీన్ ఉంటుంది. ఉదయాన్నే లేవగానే టీ తాగితే దానిలో ఉన్న కెఫీన్ ప్రభావం మనపైన కచ్చితంగా ఉంటుంది.



ఏప్రిల్ తర్వాత హైదరాబాద్ నుంచి మీరు రాజమండ్రి, వైజాగ్ ఎలా వెళతారు? ఖాళీ కడుపుతో టీ తాగితే వచ్చే సమస్యలివే ఖాళీ కడుపుతో టీ తాగితే ఇది మన కడుపులోని ఆమ్లాన్ని పెంచుతుంది. అనేక జీర్ణ సమస్యలకు కారణం అవుతుంది. అయితే ఉదయం నిద్రలేచిన తర్వాత ఒకటి లేదా రెండు గంటల తర్వాత టీ తాగితే దాని వల్ల ఎలాంటి సమస్యలు ఉండవు. అది శరీరానికి ఎలాంటి హాని చేయదు కానీ నిద్ర లేవటంతోనే టీ తో రోజును ప్రారంభిస్తే అది మన శరీరంపై ప్రభావాన్ని చూపిస్తుంది. టీ ఇలా తాగితే అస్సలు మంచిది కాదు ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల మీ పొట్ట బాగా చెడిపోతుంది. టీ తాగటం మంచిదే కానీ దానికి ఒక సమయం , ఒక పద్ధతి ఉంటుంది. సమయం ప్రకారం , పద్ధతి ప్రకారం టీ తాగితే ఇబ్బంది ఉండదు కానీ అదే పనిగా టీ తాగినా, ఉదయం లేచిన వెంటనే ఒక వ్యసనం మాదిరిగా టీ తాగినా ఇబ్బంది ఉంటుంది. కళావతి, శరత్ మధ్య సంబంధం ఏమిటి.వేడి టీ తాగటం మానుకోవాలి అంతే కాదు చాలా వేడి టీ ని కూడా తాగటం మానుకోవాలి. బాగా విపరీతమైన వేడి టీ ఒక వ్యసనంలా తాగితే అన్నవాహిక క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని కూడా చెప్తున్నారు. కనుక వేడి టీ విషయంలో తస్మాత్ జాగ్రత్త

# కళ్ళు ఆరోగ్యంగా ఉండాలా? అయితే ఇవి తినండి!




సర్వేంద్రియానం నయనం ప్రధానం అంటారు. అటువంటి కళ్ళ ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరు కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రస్తుతం చాలా మంది కంటి సమస్యలతో బాధపడుతూ చిన్న వయసు నుండి కళ్ళజోళ్ళు వాడాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే కంటి ఆరోగ్యం కోసం మంచి ఆహారాలను తీసుకుంటే అటువంటి ఇబ్బందులు లేకుండా కళ్ళను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు అని డైటీషియన్లు చెబుతున్నారు. మరి కంటి ఆరోగ్యం కోసం తీసుకోవలసిన ఆహారాల విషయానికి వస్తే.. క్యారెట్లు క్యారెట్లలో బీటా కెరోటిన్ ఉంటుంది. విటమిన్ ఏ తో కూడి ఉంటుంది. ఇది మన కంటి ఆరోగ్యాన్ని బాగా మెరుగుపరుస్తుంది. ప్రతి ఒక్కరూ తమ డైట్ ప్లాన్ లో క్యారెట్ లను చేర్చుకోవడం వల్ల రేచీకటి సమస్య నుంచి బయటపడతారు. దృష్టి సమస్యలు బాగా తగ్గుతాయి. ఏప్రిల్ తర్వాత హైదరాబాద్ నుంచి మీరు రాజమండ్రి, వైజాగ్ ఎలా వెళతారు? చేపలు చేపలలో ఒమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్ ఉంటాయి. చేపలు రెటీనా ఆరోగ్యానికి బాగా తోడ్పడతాయి. చేపలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కంటి సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. బచ్చలి కూర బచ్చల కూర వంటి ఆకుకూరలలో కంటి ఆరోగ్యానికి మేలు చేసే బోలెడు పోషకాలు ఉంటాయి. లుటీన్ మరియు జియాక్సంతిన్ వంటివి, కెరోటినాయిడ్స్ వంటివి బచ్చలకూరలో ఉండడం వల్ల ఇవి మన కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. గుడ్లు కోడిగుడ్లు జింక్ యొక్క అద్భుతమైన మూలం. ఇవి కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయి. జింక్ విటమిన్ ఏ ను కాలేయం నుండి రెటీనాకు రవాణా చేయడంలో సహాయపడుతుంది. కనుక గుడ్లు కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తాయి'చద్దన్నం తింటున్నారా? ముందు ఇది తెలుసుకోండి!" బ్లూ బెర్రీస్ కళ్ళు ఆరోగ్యంగా ఉండాలనుకునేవారు బ్లూ బెర్రీస్ ని కూడా తీసుకుంటే మంచిది. ఇందులో ఉండే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు కంటి ఒత్తిడిని అలసటను తగ్గించడానికి సహాయపడతాయి. ఇది కంటిలోని సున్నితమైన రక్తనాళాలను కాపాడతాయి. మీ ఆహారంలో బ్లూ బెర్రీస్ ను భాగం చేసుకుంటే మంచిది. బ్రోకలీ బ్రోకలీ అనేది విటమిన్ సి, లుటిన్,జియాక్సంతిన్ మరియు బీటా కెరోటిన్ యొక్క పోషకాలతో ఇది కంటి ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. దృష్టి సంబంధిత సమస్యల ప్రమాదాన్ని బ్రోకలీ తగ్గిస్తుంది. చిలకడదుంపలు చిలకడదుంపలు బీటా కెరోటిన్ యొక్క అద్భుతమైన మూలం. ఇది మన కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. చిలకడదుంవలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అవసరమైన పోషకాహారం అందించినట్టు అవుతుంది. ఇది కంటి సమస్యలను బాగా తగ్గిస్తుంది. ఒతినెవ " హెయిర్ ఫాల్ బాది ,స్తుందా? ఈ ఆహారాలతో జుట్టు రాలటం తగ్గుతుంది!" బాదం పప్పు ఇక బాదంపప్పులో విటమిన్ ఈ పుష్కలంగా ఉంటుంది. బాదం పప్పును ఆహారం లో భాగంగా తీసుకోవడం వల్ల కూడా బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. దృష్టిలోపాలు తగ్గి కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది.

# చద్దన్నం తింటున్నారా? ముందు ఇది తెలుసుకోండి!

మన పూర్వీకులు సూర్యోదయానికి ముందే లేచి కాలకృత్యాలు తీర్చుకొని చద్దన్నం తిని పనికి వెళ్లేవారు. మధ్యాహ్నం అన్నం తిన్నతర్వాత సూర్యాస్తమయం లోపు సాయంత్రం భోజనం తినేవారు. వారు ఎన్ని తిన్నా ఉదయం తిన్న చద్దన్నం అమితమైన శక్తిని అందించేది. ప్రస్తుతం మనమంతా చద్దన్నమా? అంటూ చాలా తేలికగా చూస్తున్నాం. అది అమృతంతో సమానం. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. రోజంతా శరీరం శక్తితో ఉండేలా చూస్తుంది. అటువంటి చద్దన్నాన్ని ఇప్పుడిప్పుడే అందరూ మళ్లీ తినడం ప్రారంభిస్తున్నారు. దాన్ని ఎలా తయారు చేస్తారు? దాని వల్ల ప్రయోజనాలను తెలుసుకుందాం. చద్దన్నం తయారీకి కావాల్సిన పదార్థాలు అన్నం (ఒకటిన్నర కప్పులు) వేడి నీరు (ఒక కప్పు) పాలు (ఒక కప్పు) మజ్జిగ (మూడు టేబుల్ స్పూన్లు) ఉల్లిపాయ (1) పచ్చిమిర్చి (కొన్ని) ఉప్పు (రుచికి తగినంత) జూనియర్ ఎన్టీఆర్‌ను ఫంక్షన్‌కు పిలిచి అవమానించిన స్టార్ హీరో తయారుచేసే విధానం అన్నం మరిగించుకోవడం... ముందుగా అన్నాన్ని బాగా ఉడికించుకోవాలి. మెత్తగా ఉడికించిన అన్నం చద్దన్నానికి మంచి రుచినిస్తుంది. అన్నం, నీరు, పాలు కలపడం... ఉడికించిన అన్నాన్ని ఒక పాత్రలో తీసుకొని, దానిలో వేడి నీరు, పాలు కలిపి బాగా కలపాలి. వేడి తగ్గించి మజ్జిగ వేయడం... ఈ మిశ్రమం వేడి తగ్గిన తర్వాత దానిలో మజ్జిగ వేసి మళ్ళీ బాగా కలపాలి. మజ్జిగకు బదులు పెరుగు వాడొచ్చు కానీ, మజ్జిగ వల్ల చద్దన్నం మరింత రుచికరంగా ఉంటుంది. ఉల్లిపాయ, పచ్చిమిర్చి వేయడం... ఉల్లిపాయను పెద్ద ముక్కలుగా, పచ్చిమిర్చిని రెండు ముక్కలుగా కట్ చేసి ఈ మిశ్రమంలో వేయాలి. ఉప్పు వేసి కలపడం... చివరగా రుచికి తగినంత ఉప్పు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ఒక పాత్రలో వేసి మూత పెట్టి రాత్రి మొత్తం అలాగే ఉంచాలి. తర్వాత రోజు ఉదయం చద్దన్నం తయారై ఉంటుంది. దీన్ని రుచికరంగా తినొచ్చు.కళావతి, శరత్ మధ్య సంబంధం ఏమిటి..! 5 ఆరోగ్య ప్రయోజనాలు జీర్ణవ్యవస్థకు మంచిది... చద్దన్నంలో ప్రోబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. వేసవిలో చల్లదనాన్ని ఇస్తుంది... వేసవి కాలంలో చద్దన్నం శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది... చద్దన్నం త్వరగా




జీర్ణమవుతుంది, కేలరీలు తక్కువగా ఉంటాయి. మధుమేహం నియంత్రణకు సహాయపడుతుంది... చద్దన్నం బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. చద్దన్నాన్ని మట్టి కుండలో తయారు చేస్తే మరింత రుచి వస్తుంది. దీన్ని పచ్చడి, పెరుగు వంటివి కలిపి తింటే రుచి పెరుగుతుంది. చద్దన్నంలో కొద్దిగా కరివేపాకు, కొత్తిమీర వంటివి వేసి తయారు చేయొచ్చు. ఉదయం నిద్ర లేవగానే తినేయాలి. దీన్ని తయారుచేసేటప్పుడు ఎంతో పరిశుభ్రత పాటించాలి. ఇది చాలా ముఖ్యమైన అంశం.




# మాస్ జాతర నుంచి మరో పాట

## ఓలేఓలే పాటపై విమర్శలను తిప్పికొట్టిన రవితేజ





రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా కొత్త దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర'. అక్టోబర్ 31న రిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో 'హుడియో హుడియో' పాటను విడుదల చేయనున్నారు. చిట్టి చిలకా.. చిన్న మొలకా..అంటూ సాగే లిరిక్స్‌ను దేవ్ రాయగా అబ్దుల్ వహాబ్, భీమ్స్ సిసిరోలియో ఆలపించారు. ఇటీవల ఇందులోని 'ఓలే ఓలే' లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ పాట లిరిక్స్‌లో అసభ్య పదాలు ఉన్నాయిని విమర్శలు వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రవితేజ, దర్శకుడు ఈ విమర్శలపై స్పందించారు. కొన్నిటిపై బోల్డ్ మూవీలు అనే ముద్ర వేస్తారు. అలాంటి వాటితో ఎవరికీ ఇబ్బంది రాదు. కానీ, వారికి నా సినిమాతో మాత్రమే సమస్య వచ్చింది. మా గ్రామాల్లో స్థానికంగా జరిగే ఉత్సవాల్లో కొంతమంది చిన్న చిన్న కథలను పాటలుగా చెబుతుంటారు. వాళ్ల తిట్టుకున్నట్లు అనిపిస్తుంది కానీ, వాస్తవానికి వాళ్లు చాలా ప్రేమగా మాట్లాడుకుంటారని దర్శకుడు భాను అన్నారు. విమర్శలు చేసేవారు కేవలం పాటలోని కొన్ని పదాలను మాత్రమే చూస్తున్నారు. తర్వాత వచ్చే సరదా సంభాషణలను చూడడం లేదు. సినిమా చూశాక ఈ పాట వెనక ఉన్న అసలు కథ మీకు అర్థమవుతుంది. ప్రేక్షకులకు అందరికీ ఈ పాట నచ్చుతుంది. అయినా ఇప్పుడు ఇంగ్లిష్‌లో కొన్ని పదాలు సాధారణం అయిపోయాయి. వాటిని తెలుగులో చెప్పినప్పుడే కొందరికి సమస్య వస్తుందని రవితేజ చెప్పారు. ఇక ఈ పాట సినిమాలో సన్నివేశానికి సరిగ్గా సరిపోతుందని శ్రీలీల అన్నారు.



# కాంతారా ఎఫెక్ట్ కోసం చాలా కష్టపడ్డాం

## సినిమాటోగ్రాఫర్ అరవింద్ కశ్యప్




ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తో ప్రేక్షకులను అలరిస్తున్న చిత్రం 'కాంతార: చాప్టర్1. రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీ కథ, కథనాలతోనే కాకుండా, విజువల్స్ పరంగానూ ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా టైగర్ సీక్వెన్స్, యాక్షన్ సన్నివేశాలు, రథంపై యుద్ధం, సహజమైన అడవుల్లో తీర్చిదిద్దిన సన్నివేశాలు సినిమాకు ఫ్రెష్‌లుక్‌ను తీసుకొచ్చాయి. ఈ విజువల్ వండర్ వెనక రిషబ్‌శెట్టి విజన్‌తో పాటు, సినిమాటోగ్రాఫర్ అరవింద్ కశ్యప్ విజన్ కూడా ఉంది. తాజాగా ఈ సినిమా మేకింగ్ వెనక ఉన్న ఆసక్తికర విషయాలను అరవింద్ పంచుకున్నారు. కాంతార: చాప్టర్1' 95 శాతం చిత్రీకరణ కర్ణాటకలోని కుందాపురలోనే తీశాం. దాదాపు రెండేళ్ల పాటు చిత్రబృందం అంతా అక్కడే ఉంది. షూటింగ్ జరిగినన్ని రోజులు ఒత్తిడి, నిద్ర లేని రాత్రులు గడిపాం. కానీ, సవాళ్ల స్వీకరించినప్పుడే అసలైన ప్రతిభ బయటపడుతుంది. రోజూ నేను లైట్లతో ప్రయోగాలను చేసేవాడిని. దర్శకుడు అనుకున్నట్లు సీన్ వచ్చేవరకూ ఏ విషయంలోనూ అస్సలు వెనక్కి తగ్గేవాళ్లం కాదు. అటవీ ప్రాంతంలో సరైన లైటింగ్ ఎఫెక్ట్ రావడానికి ఒక్కోసారి వారాల సమయం పట్టేదన్నారు. ఈ మూవీలో ప్రేక్షకులను విశేషంగా అలరించింది టైగర్ సీక్వెన్స్. ముఖ్యంగా పిల్లాడి చుట్టూ పులి తిరుగుతుంటే తెరపై ఆ సన్నివేశాన్ని చూసే ప్రేక్షకుడి ఒళ్లు గగుర్పొడిచింది. 'పులికి సంబంధించిన అన్ని సన్నివేశాలను షూటింగ్ మొదలుపెట్టిన సంవత్సరంలోనే తీసేశాం. నిజంగా పులి నడుచుకుంటూ వస్తే, ఎక్కడెక్కడ నీడ పడుతుంది? బిడ్డ చుట్టూ ఉన్న ఆకులు, ఆ వాతావరణం ఎలా కనపడాలి? ఇలా అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని, ఆ సీన్‌ను తీశాం. రిషబ్‌లో ఉత్సాహం అనంతం. అతడు నటిస్తుంటే, మొత్తం సెట్ దాన్ని ఫీలయ్యేది. ముఖ్యంగా గులిగా కనిపించే ఎమోషనల్ సీన్స్ ఒకట్రెండు టేక్స్‌లోనే ఓకే చేయాలి. లేకపోతే, అన్నిసార్లు ఆ స్థాయి భావోద్వేగాలు రావని అన్నారు. యువరాణి కనకవతి గుర్రంపై వచ్చే సన్నివేశం తెరకెక్కించడం మాకు కాస్త కష్టమనిపించింది. ఆ లొకేషన్ అడవిలో చాలా దూరం. కొత్తపుర నుంచి దాదాపు గంటన్నర పాటు ప్రయాణం చేయాల్సివచ్చేది. మరో అరగంట నడుచుకుంటూ వెళ్లాలి. ఆ తర్వాత 45 నిమిషాల పాటు ఒక కొండను ఎక్కి దిగాల్సి వచ్చేది. కేవలం మూడు నిమిషాల నిడివి గల సీన్‌కు నాలుగు రోజులు షూట్ చేశాం. ఇక వాతావరణం కూడా చాలాసార్లు ఇబ్బందిపెట్టేది. ఈ విషయంలో ప్రొడక్షన్ టీమ్‌కు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. వర్షం మొదలైన నిమిషాల్లోనే అంతా క్లియర్ చేసేవాళ్లు. ఒకసారి భారీ వర్షం కారణంగా మేము నిర్మించిన బ్రిడ్జ్ కూడా కొట్టుకుపోయింది. దీంతో వారం పాటు అడవిలోనే ఉండాల్సివచ్చింది. ఇలా మొత్తం 200 రోజులు షూటింగ్ చేశాం అని అరవింద్ కశ్యప్ చెప్పుకొచ్చారు.

# మళ్లీ అవకాశాలు పట్టుకుంటున్న పూజా



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ భామల్లో టాప్‌లో ఉంటుంది పూజాహెగ్డే. తమిళం, హిందీ, తెలుగు భాషల్లో టాప్ స్టార్లతో కలిసి నటించి వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఈ పొడుగు కాళ్ల సుందరికి తెలుగులో హిట్ పడక చాలా కాలమే అవుతుంది. తెలుగులో కూడా బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంటున్న మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్. ఈ లీడింగ్ హీరో రవి నెలకుడిటి దర్శకత్వంలో ఓ తెలుగు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్‌లో జెట్ స్పీడ్‌లో షూటింగ్ కొనసాగుతోంది. ఈ సినిమాతో లాంగ్ గ్యాప్ తర్వాత పూజా హెగ్డే మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజా కథనాల ప్రకారం ఈ సినిమా కోసం పూజా హెగ్డే ఏకంగా రూ.3 కోట్లు పారితోషికం తీసుకుంటుందని టాక్. అయితే రెమ్యునరేషన్ భారీగా డిమాండ్ చేస్తున్న కారణంగా పూజాహెగ్డే తెలుగు సినిమాలకు దూరమైందని కొన్ని సల్మాన్ టీంకు ఈ విషయంలో ఎలాంటి అభ్యంత రాలు లేకపోవడంతో పూజా హెగ్డేను తమ టీంలోకి తీసుకుందట. ఇక ఈ పుకార్లకు ఫుల్ స్టాప్ పెడుతూ తెలుగు లో దుల్కర్ సల్మాన్ సినిమాతో మళ్లీ ఫాంలోకి రావాలని చూస్తున్నట్టు అర్థమవుతుంది. ఇటీవలే రజినీ కాంత్ నటించిన కూలీ సినిమాలో మోనికా స్త్రా కుర్రకారుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది.

# ఓటిటిలోకి వార్-2 ఎంటర్

బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ నటుడు ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం వార్. కియారా అద్వానీ ఈ సినిమాలో కథానాయికగా నటించగా.. అనిల్ కపూర్, అశుతోష్ రాణా, అలియాభట్, బాబీ దేవోల్, శర్వారీ వాఘ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించగా.. యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మించాడు. ఈ చిత్రం ఇండెపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం అక్టోబర్ 9 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇండియన్ రా ఏజెన్సీలో ప్రముఖుడైన ఏజెంట్ కబీర్(హృతిక్) కిరాయి హంతకుడిగా మారి హత్యలు చేస్తుంటాడు. ఇదిలావుంటే.. చైనా, రష్యా, శ్రీలంక, మయన్మార్, బంగ్లాదేశ్ దేశాలన్నీ ఒక కోటరీగా మారి, 'కలి' పేరుతో ఇండియా పతానానికి ఎ÷-లాన్ చేస్తాయి. ఈ మిషన్‌ని కబీర్‌కు అప్పజెబుతాయి. కబీర్‌ను అడ్డుకునేందుకు విక్రమ్ చలపతి (జూనియర్ ఎన్టీఆర్) రంగంలోకి దిగుతాడు. అసలు కబీర్‌కీ, విక్రమ్‌కు మధ్య ఉన్న బంధం ఏంటి? 'కలి' వల్ల భారత ప్రధానికి పొంచివున్న ముప్పును వీరిద్దరూ ఎలా ఆపారు? ఈ మిషన్‌లో వింగ్ కమాండర్ కావ్య లూత్ర(కియారా అద్వానీ) పాత్ర ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications**, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**